విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్



# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 57 | చీఫ్–ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శుక్రవారం 14 జూన్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 57 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 14 FRIDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


## సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన రాజధాని రైతులు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాజధాని రైతులు ఘన స్వాగతం పలికారు. గురువారం సాయంత్రం ఉండవల్లిలోని తన నివాసం నుంచి వెలగపూడి సచివాలయానికి బయల్దేరిన చంద్రబాబుకు సీడ్ యాక్సెస్ రోడ్‌లో దారి పొడవునా పూలు చల్లి అఖండ స్వాగతం పలికారు. అమరావతికి మళ్లీ మంచి రోజులు వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. క్రేన్ సాయంతో భారీ గజమాల వేసి తమ అభిమానం చాటుకున్నారు. చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు రాజధాని రైతులు భారీగా తరలివచ్చారు. దారి పొడవునా రైతులకు అభివాదం చేస్తూ సీఎం ముందుకు సాగారు.

# తిరుమల నుంచే ప్రక్షాళన: ఏపీ సీఎం చంద్రబాబు

తిరుమల: గతంలో ఎన్నో ఎన్నికలు చూశామని.. ఈసారి ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఘన విజయం సాధించామని చెప్పారు. కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో తెలుగుజాతి అత్యున్నత స్థాయిలో ఉండాలని చంద్రబాబు ఆకాంక్షించారు. అలిపిరి వద్ద క్లైమోర్ మైన్స్ దాడి జరిగినప్పుడు ప్రాణాలతో బయటపడ్డానని.. శ్రీ వేంకటేశ్వరస్వామే తనను కాపాడారన్నారు. రాష్ట్రానికి, తెలుగుజాతికి తాను చేయాల్సింది గుర్తించి స్వామి ప్రాణభిక్ష పెట్టారన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించడమే తమ ధ్యేయమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను పేదరికం లేని రాష్ట్రంగా మార్చాలన్నారు. ఉదయం నిద్రలేస్తూనే నిండు మనసుతో ఒక్క నిమిషం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తుంటానని తెలిపారు. కుటుంబ వ్యవస్థ మనకు పెద్ద సంపదని.. ఎనర్జీని రీఛార్జ్ చేస్తుందన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా పంచుకునే భాగస్వాములు ఉంటారని చెప్పారు. తాను జైల్లో ఉన్నప్పుడు కుటుంబసభ్యులు అండగా నిలబడ్డారని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు.



**శ్రీవారికి అపచారం చేస్తే శిక్ష తప్పదు**

"1995లో ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారి సీఎం అయినంత వరకు పాలన సచివాలయానికే పరిమితమై ఉండేది. ఆ తర్వాత ప్రక్షాళన చేశాం. సరికొత్త పాలన ప్రారంభించాం. వెంకన్న ఆశీస్సులతో ఆర్థిక సంస్కరణలు అమలు చేశాం. సంపద సృష్టించాలి.. దాన్ని పేదలకు పంచాలి. గత ఐదేళ్లు ప్రజలు భయపడిపోయారు. వారిపై అపారమైన గౌరవం ఉంది.. రుణపడి ఉన్నా. ఐదు కోట్ల మందికి ప్రతినిధిని. రాజకీయ పార్టీలు, నేతలు, మీడియా ప్రతినిధులు క్షోభ అనుభవించారు. పరదాలు, చెట్లు కొట్టడంలాంటివి ఇకపై ఉండవు. నేరస్థులను సహించేది లేదు. తిరుమలలో గంజాయి, మద్యం విచ్చలవిడిగా లభ్యమయ్యేలా చేశారు. శ్రీవారికి అపచారం చేస్తే శిక్ష తప్పదు.

**కక్ష సాధింపులు ఉండవు**

ప్రజా పాలన ప్రారంభమైంది. ప్రక్షాళన తిరుమల నుంచే ప్రారంభం కావాలి. ప్రసాదాలు, తిరుమల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర ప్రజలందరికీ మంచి చేయడమే లక్ష్యం. అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు ప్రజలూ మమేకం కావాలి. నష్టపోయిన, ఇబ్బంది పడిన వర్గాలను ఆదుకోవాలి. రాజధాని అమరావతి, పోలవరం పడకేశాయి.. వాటిని పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తాను. కక్ష సాధింపులు ఉండవు. తితిదేను ప్రపంచంలోనే ఉత్తమంగా తీర్చిదిద్దుతాం. ప్రపంచ వ్యాప్తంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. నా కుటుంబానికి నేనేమీ ఇవ్వాల్సిన అవసరం లేదు. రాజకీయాలపై ఆధారపడకూడదన్న ఉద్దేశంతో వారికి వ్యాపారం ఏర్పాటు చేశా. ఇంతకు ముందు కుటుంబానికి సమయం కేటాయించలేదు.. ఇప్పుడు కేటాయిస్తా" అని చంద్రబాబు అన్నారు.

## మెగా డీఎస్సీపై చంద్రబాబు తొలి సంతకం.. 16,347 పోస్టులు



వెలగపూడి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.41 గంటలకు సచివాలయం మొదటిబ్లాక్‌లోని తన ఛాంబర్‌లో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం హోదాలో సచివాలయానికి వచ్చిన చంద్రబాబుకు వివిధశాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు.. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డీఎస్సీ దస్త్రంపై సీఎం మొదటి సంతకం చేశారు.

(**కేటగిరిల వారీగా పోస్టుల వివరాలు: ఎస్‌జీటీ** : 6,371బీ పీఈటీ : 132బీ స్కూల్ అసిస్టెంట్స్: 7725బీ టీజీటీ: 1781బీ పీజీటీ: 286బీ ప్రిన్సిపల్స్: 52) ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు ఫైల్‌పై రెండో సంతకం, సామాజిక పింఛన్లు రూ.4వేలకు పెంపు దస్త్రంపై మూడో సంతకం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగు, నైపుణ్య గణనపై ఐదో సంతకం చేశారు.

# బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణలు.. యడియూరప్పపై అరెస్ట్ వారెంట్

బెంగళూరు: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, భాజపా సీనియర్ నేత బీఎస్ యడియూరప్ప .. ఓ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయనపై పోక్సో కేసు కూడా నమోదైంది. తాజాగా బెంగళూరు కోర్టు గురువారం ఆయనపై నాన్-బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. త్వరలోనే ఆయనను అరెస్టు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ కేసు లో అవసరమైతే యడియూరప్పను అరెస్టు చేస్తామని ఈ ఉదయం రాష్ట్ర హోం మంత్రి పరమేశ్వర వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే కేసు విచారణ నిమిత్తం సీఐడీ అధికారులు సమన్లు జారీ చేశారు. అయితే, ప్రస్తుతం ఆయన దిల్లీలో ఉన్నందున జూన్ 17న సీఐడీ ముందు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. 17 ఏళ్ల బాలికపై యడియూరప్ప లైంగిక దాడికి పాల్పడినట్లు లోక్‌సభ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. మోసం కేసులో సాయం చేయాలంటూ బాధితురాలు, ఆమె తల్లి ఫిబ్రవరి 2న యడియూరప్పను కలిశారు. ఆ సమయంలో తన కుమార్తెను భాజపా నేత బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పోక్సో కేసు నమోదైంది. ఈ కేసుపై సీఐడీ దర్యాప్తు చేపట్టింది. ఆరోపణలు చేసిన బాధితురాలి తల్లి ఇటీవల ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో ప్రాణాలు కోల్పోయారు. అయితే, అంతకంటే ముందే బాధితురాలు, ఆమె తల్లి వాంగ్మూలాలను సీఐడీ రికార్డ్ చేసినట్లు అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసిన తర్వాత యడియూరప్ప వాయిస్ శాంపిళ్లను కూడా అధికారులు సేకరించారు. కాగా.. ఈ ఆరోపణలను మాజీ సీఎం ఖండించారు. తనపై కేసు కొట్టేయాలని కోర్టును ఆశ్రయి ంచారు.



# 'కళ్లు మూసుకుంటే ఐదేళ్లు అయిపోయాయి..' జగన్ కామెంట్స్ వైరల్



అమరావతి: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైఎస్ జగన్ మాట్లాడుతున్న తీరు చూసి, అందరూ నవ్వుకుంటున్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా అయితే, మామూలుగా ట్రోలింగ్ చేయడం లేదు. తాజాగా వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీలతో తన క్యాంపు కార్యాలయంలో జగన్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడిన మాటలు విని అక్కడున్నవారే ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. "ప్రజల మన్ననలు పొందిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాం. ఈ ఎన్నికల్లో ఏమైందో తెలియదు. కళ్లు మూసుకుంటే ఐదేళ్లు అయిపోయాయి. మళ్లీ 2024 నుంచి 2029 వరకు కళ్లు మూసుకుంటే ఎన్నికలు వచ్చేస్తాయి. మనం గుర్తు పెట్టుకోవాల్సిన అంశం ఏమిటంటే.. సినిమాలో ఫస్ట్ ఆఫ్ మాత్రమే అయింది" అని జగన్ అన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. 'అలా కళ్లు మూసుకుని ఐదేళ్లు గడపబట్టే, పాలన లేక ఆంధ్రప్రదేశ్ మటాష్ అయిపోయింది', 'కళ్లు మూసుకుంటేనే మీకు 11 సీట్లు వచ్చాయి', 'ఐప్యాక్ స్క్రిప్ట్ లేకపోతే మాటలు ఇలాగే ఉంటాయి', '2049 వరకూ కళ్లు మూసుకుని ఉండాలి', 'అన్నా నువ్వు నిజంగానే సీఎంగా చేశావా', '2060 వరకూ కళ్లు తెరవద్దు అన్నా', 'మేమూ అదే చెప్పాం సర్.. మీరు ఇక కళ్లు మూసుకుని ప్రశాంతంగా పడుకోండి', 'కళ్లు మూసుకోవడం కాదన్నా, ఎందుకు ఓడిపోయామో కళ్లు తెరిచి బూతులు మాట్లాడకుండా పోరాటం చేయండి', 'పవర్.. పవర్.. పవర్.. వచ్చే ఎన్నికల గురించి ఇప్పుడే మాట్లాడుతున్నావా జగనన్నా. అవి వచ్చేలోపు ప్రజలకు ఏం చేయాలో దాని గురించి ఆలోచించవచ్చు కదా' అంటూ కామెంట్లు, మీమ్స్‌తో నెటిజన్లు విరుచుకుపడుతున్నారు.

## దిల్లీలో నీటి సంక్షోభం వేళ.. సుప్రీంకోర్టులో హిమాచల్ యూటర్న్



దిల్లీ: దేశ రాజధానిలో నీటి సంక్షోభంపై సుప్రీంకోర్టులో జరుగుతోన్న విచారణలో భాగంగా హిమాచల్ ప్రదేశ్ వినిపించిన వాదన ఆశ్చర్యపర్చింది. దిల్లీకి నీరు విడుదల చేశామని ఇటీవల చెప్పిన రాష్ట్రం.. తమవద్ద మిగులు జలాలే లేవని తాజాగా కోర్టులో పేర్కొంది. దిల్లీవాసులు కొద్దిరోజులుగా హీట్‌వేవ్, నీటి ఎద్దడితో ఇబ్బందిపడుతున్నారు. దీనికి పరిష్కారంగా 137 క్యూసెక్కుల అదనపు జలాలను హిమాచల్ ప్రదేశ్ విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ నీటి ప్రవాహం దిల్లీకి సరఫరా అయ్యేలా సహకరించమని హరియాణాకు సూచించింది. ఈనేపథ్యంలో నిన్న హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు మీడియాతో మాట్లాడుతూ... "మేం ఇప్పటికే నీటిని విడుదల చేశాం. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టుకు వెల్లడించాలని మా న్యాయవాదులకు సూచించాం" అని చెప్పారు. కానీ ఈ రోజు కోర్టులో ఆ రాష్ట్ర తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.." మా దగ్గర అసలు మిగులుజలాలే లేవు. ఇంతకు ముందు ఈ విషయాన్ని మేం సరిగా చెప్పలేకపోయాం. ప్రవాహానికి ఆటంకం కలిగిందని గతంలో చేసిన ప్రకటనను వెనక్కి తీసుకు ంటున్నాం" అని వెల్లడిం చారు. దీనిపై చర్యలు తీసు కునే వీలుందంటూ కోర్టు తీవ్రంగా స్పందించింది. దాం తో ఆ న్యాయవాది కోర్టుకు క్షమాపణలు చెప్పారు. ఈ నీటి సంక్షోభానికి ఒక ముగింపు పలికేలా పరిష్కారం చూపాలని అప్పర్ రివర్ యమునా బోర్డుకు సూచించి ంది. హరియాణా, ఉత్తరప్ర దేశ్, హిమాచల్ ప్రదేశ్ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి అదనంగా నీరు అందిం చాలని కోరుతూ దిల్లీ ప్రభు త్వం కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హీట్‌వేవ్ కారణంగా కొద్దికాలంగా రాష్ట్రంలో నీటి డిమా ండ్ గణనీయంగా పెరిగిందని తన పిటిషన్‌లో పేర్కొంది. ఈ క్రమంలోనే సుప్రీంలో విచారణ జరుగుతోంది.

## రికార్డు సమయంలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ పూర్తి



దిల్లీ: తనకు అప్పగించిన పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు సంపూర్ణ న్యాయం చేస్తానని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. దిల్లీలోని రాజీవ్ గాంధీ భవనలో పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడారు. "క్యాబినెట్‌లో అత్యంత చిన్న వయసులో ఉన్న నాపై బాధ్యత పెట్టారు. ఇది యువతపై ప్రధానికి ఉన్న నమ్మకం. పౌర విమానయాన శాఖ ఇచ్చిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. మంత్రిత్వ శాఖకు సంబంధించి 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేయనున్నాం. సాంకేతిక వినియోగంతో పౌర విమానయానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. సామాన్యుడికి ఈజ్ ఆఫ్ ఫ్లయింగ్ తీసుకువస్తాం. ప్రయాణికుడికి భద్రత, సౌకర్యంగా ఉండేలా చూస్తాం. తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు నాయకత్వంలో గత 10 సంవత్సరాలు ఎంపీగా పని చేశా. సమర్థ నాయకత్వం ఎలా ఉండాలనేది ఆయన నుంచి నేర్చుకున్నా. ఎయిర్‌పోర్టులను పర్యావరణ హితంగా చేయడానికి చర్యలు తీసుకుంటాం. టైర్2, టైర్3 నగరాలకు విమానాశ్రయాలు తీసుకురావడం, విమానయానం సామాన్య ప్రయాణికుడికి అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం. అశోక్ గజపతి రాజు గతంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన హయాంలో ప్రయాణికులకు సదుపాయాలు కల్పించడంతో పాటు ఏపీలోనూ విమానయానానికి అద్భుతంగా పునాదులు వేశారు. ఉడాన్ స్కీమ్ కూడా ఆయన మంత్రిగా ఉన్నప్పుడే అమలు చేసి టైర్2, టైర్3 సిటీలతో పాటు సామాన్యుడికి విమానయాన అవకాశం కల్పించారు. దీన్ని మరింత విస్తరిస్తాం.

**విజనరీ లీడర్స్ ఉండటం నాకు కలిసొస్తుంది**

ఓ వైపు ప్రధాని మోదీ, మరో వైపు పక్కన చంద్రబాబు లాంటి విజనరీ లీడర్స్ ఉండటం నాకు కలిసొచ్చే అంశం. దేశ ప్రజలు గర్వపడేలా బాధ్యతలు నిర్వర్తిస్తా. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అశోక్ గజపతిరాజు హయాంలో పునాది పడింది. గత ఐదు సంవత్సరాల్లో అక్కడ అభివృద్ధి కుంటుపడింది. రికార్డు సమయంలో ఆ ఎయిర్‌పోర్ట్‌ను పూర్తి చేసి విమానాలను ల్యాండ్ చేస్తాం. వచ్చే డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా. దీనిపై ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చిస్తాం. విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలకు డొమెస్టిక్, ఇంటర్నేషనల్ కనెక్టివిటీని మరింత పెంచుతాం. రాజమహేంద్రవరం, కడప, కర్నూలు ఎయిర్‌పోర్టులను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ ప్రభుత్వంతో సంప్రదించి అక్కడి విమానయాన శాఖ కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## వాసుదేవరెడ్డి బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా



అమరావతి: కీలక డాక్యుమెంట్లు మాయం చేశారని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ ఎండీ, ఐఆర్‌టీఎస్ అధికారి డి.వాసుదేవరెడ్డిపై సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కాగా.. తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వాసుదేవరెడ్డి వేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు ఈనెల 18కి వాయిదా వేసింది. వాసుదేవరెడ్డికి మధ్యంతర బెయిల్ ఇవ్వొద్దని సీఐడీ తరఫు న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపిం చారు. అనంతరం పిటిషన్‌పై విచారణను వాయిదా వేసిన కోర్టు.. ఈ లోపు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు నిరాకరించింది. ఏపీఎస్‌బీసీఎల్ ప్రధాన కార్యాలయం నుంచి దస్త్రాలు, కంప్యూటర్ పరికరాలు, ఇతర పత్రాలను వాసుదేవరెడ్డి ఈ నెల 6న కారులో తరలిస్తుండగా చూశానంటూ.. కంచికచర్ల వాసి గద్దె శివకృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై ఈ కేసు పెట్టింది. విలువైన ఆధారాలు, వస్తువుల ధ్వం సం, చోరీ, నేరపూరిత కుట్ర తదితర అభియోగాలపై ఐపీసీ 427, 379 రెడ్‌విత్ 120బీ సెక్షన్ల కింద సీఐడీ కేసు నమోదు చేసింది.

**పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ మరోసారి వాయిదా**

వైకాపా నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం సహా మరో నాలుగు కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను హైకోర్టు ఈనెల 20కి వాయిదా వేసింది. అరెస్టు నుంచి పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి రక్షణ కల్పిస్తూ హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులు జూన్ 20 వరకు పొడిగిస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# ఎడిటోరియల్

## పిల్లల భవితకు పరీక్షా?

పరీక్షల్లో విద్యార్థులు పాసవడం, ఫెయిలవడం సహజం. కానీ వ్యవస్థే ఫెయిలవడం, తత్కారణంగా విద్యార్థులు గురి తప్పడం ఎప్పుడన్నా చూస్తామా? వైద్య విద్యాలయాల్లో ప్రవేశానికై జరిపే అఖిల భారత పరీక్ష నేషనల్ ఎలిజబిలిటీ- కమ్- ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) విషయంలో అదే జరిగింది. పేపర్ లీకులు, గ్రేస్ మార్కులు, పలువురికి నూరుశాతం మార్కులు, కటాఫ్ మార్కుల్లో గణనీయంగా పెరుగుదల... ఇలా ఈ ఏటి 'నీట్' పరీక్షలో వివాదాలు అనేకం. ఈ అవకతవకలన్నీ విద్యార్థుల్లో ఆవేదన, ఆందోళన, నిరాశ రేపుతున్నాయి. ఈసారి పరీక్ష జరిగిన కంగాళీ వ్యవహారంపై కోచింగ్ సంస్థలు, డాక్టర్లు, ప్రతిపక్ష నేతలు గొంతెత్తేలా చేశాయి. చివరకిలాంటి దేశవ్యాప్త పరీక్షలు నిర్వహించే జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ)పై పిల్లలకూ, తల్లితండ్రులకూ నమ్మకమే పోయే పరిస్థితి వచ్చింది. కొన్నిచోట్ల పేపర్ లీకైందన్న వార్తల్ని ఎన్టీఏ కొట్టిపారేసినా, విద్యార్థులు, కోచింగ్ సంస్థల వారు కోర్టు కెక్కారు. ఫలితాలను రద్దు చేయాలన్న వారి పిటిషన్‌పై కేంద్రానికీ, ఎన్టీఏకీ సుప్రీం కోర్ట్ మంగళవారం నోటీసులు జారీ చేసింది. పరీక్ష పవిత్రతే దెబ్బతిన్నదంటూ జవాబు కోరింది. వెరసి కొన్నేళ్ళు గా రచ్చ రేపుతున్న ఈ మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామ్ విశ్వసనీయతకు ఇప్పుడు అగ్నిపరీక్ష ఎదురైంది. దేశంలోని 700 పైచిలుకు విద్యాలయాల్లో లక్షా 8 వేల చిల్లర ఎంబీబీఎస్ సీట్లున్నాయి. ఎంబీబీఎస్ చదివేందుకు ఏటా కొన్ని లక్షల మంది 'నీట్'కు హాజరవుతారు. 2017లో 12 లక్షల మంది హాజరుకాగా, ఏడేళ్ళలో ఆ సంఖ్య రెట్టింపైంది. ఈ ఏడాది 'నీట్'కు 24 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. మే 5న పరీక్ష జరగగా, తర్వాత నెలరోజులకే, నిర్ణయించిన తేదీ కన్నా పది రోజుల ముందరే జూన్ 4న ఫలితాలను ప్రకటించారు. దేశమంతా ఎన్నికల ఫలితాల హడావిడిలో ఉండగా సందట్లో సడేమియాగా ఈ ఫలితాల వెల్లడి అనుమానాలు రేపింది. పైగా, ఏటా ఈ ప్రవేశపరీక్షలో ఏ ఒక్కరో నూరు శాతం మార్కులు సాధిస్తారు. ఆ మాటకొస్తే, అసలీ పరీక్షలో 650, ఆ పైన మార్కులు సంపాదించడం సైతం కష్టం. కఠోరసాధనతోనే సాధ్యం. అలాంటిది... ఈసారి ఏకంగా 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు వచ్చాయి. ఫలితంగా... గతంలో 650 మార్కుల స్కోరుకు సైతం విద్యార్థులకు పదివేలల్లో ర్యాంకులొస్తే, ఈసారి ఆ మార్కులకు ముప్ఫై, నలభై వేల మధ్య ర్యాంకులే దక్కడంతో విద్యార్థులు, తల్లితండ్రుల ఆవేదన అంతా ఇంతా కాదు. ఆన్‌లైన్ పరీక్ష 'క్లాట్'కూ, ఆఫ్‌లైన్‌లో జరిగే 'నీట్'కూ విధానాల్లో తేడాలున్నాయి. కానీ, క్లాట్‌లో లాగా ఇక్కడా 1563 మంది విద్యార్థులకు ఎన్టీఏ గ్రేస్ మార్కులు కలిపింది. అదేమంటే కొన్నిచోట్ల ప్రశ్నపత్రాలు ఆలస్యంగా ఇవ్వడం వల్ల విద్యార్థులకు సమయం వృథా అయిందనీ, వారు చదివిన పాత - కొత్త పాఠ్యపుస్తకాల్లో తేడాలున్నాయనీ, అందుకే అదనపు మార్కులు కలిపామనీ చెప్పింది. కాంపిటీటివ్ పరీక్షల్లో కనీవినీ ఎరుగని గ్రేస్ మార్కులు, ఈ వివరణలు హాస్యాస్పదం. పైగా, సరైన జవాబుకు 4 మార్కులు - తప్పితే ఒక మార్కు మైనస్ గనక, ఏ లెక్కన చూసినా అసంభవమైన 717, 718 లాంటి స్కోర్లు రావడమేమిటో దేవుడికే తెలియాలి. పాట్నాలో పేపర్ లీకైందనీ, రాజస్థాన్, జార?ండ్, ఢిల్లీ, గుజరాత్‌లలో ఒకరి బదులు మరొకరు పరీక్షలు రాశారనీ ఫిర్యాదులున్నాయి. హర్యానాలో ఒకే సెంటర్‌లో పరీక్ష రాసిన ఆరుగురికి ఫస్ట్ ర్యాంక్ రావడం, పైగా వారి దరఖాస్తులు ఆరోహణ క్రమంలో ఒకరి తర్వాత మరొకరివి కావడం విడ్డూరం. నీట్‌లో 715 మార్కులొచ్చిన విద్యార్థి తీరా ఇంటరే పాసవని విచిత్రం సరేసరి. అందుకే, అసలు నిజాలను ఎన్టీఏ దాచిపెడుతోందని అనుమానాలొస్తున్నాయి. లీకులు, వివాదాలు కొత్త కాకున్నా ఈసారి జరిగింది పక్కా స్కామ్ అంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరీక్ష రద్దు చేసి, మళ్ళీ జరపాలనే డిమాండ్లూ వస్తున్నాయి. ఇప్పుడు నీట్‌లో మంచి మార్కులొచ్చి కూడా ఎప్పటిలా మంచి ర్యాంక్, కోరుకున్న కాలేజీలో సీటు రాని విచిత్రపరిస్థితి విద్యార్థులది. నిస్పృహతో కొందరు పిల్లలు ఇప్పటికే ఆత్మహత్యలకు పాల్పడడం విషాదం. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. పేదలకూ, సామాజిక న్యాయానికీ ఈ నీట్ నిర్వహణ పూర్తిగా వ్యతిరేకమని తమిళనాడు ఎప్పటి నుంచో వాదిస్తోంది. 2021లో వచ్చిన స్టాలిన్ సర్కార్ జస్టిస్ రాజన్ సారథ్యంలో ఉన్నత స్థాయి కమిటీ వేసింది. కమిటీ సిఫార్సుల మేరకు లోపభూయిష్ఠమైన నీట్ నుంచి తమ రాష్ట్రాన్ని మినహాయించాలంటూ, అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. దీర్ఘకాలంగా రాష్ట్రపతి ముద్ర కోసం వేచి చూస్తోంది. ఎన్టీఏ మాత్రం తప్పులు ఒప్పుకొని, దిద్దుబాటుకు సిద్ధం కావట్లేదు. తాజా పరీక్షలో జవాబులు గుర్తుపెట్టే ఓఎంఆర్ షీట్ చినిగిపోయిందంటూ ఎన్టీఏ ఒకరి ఫలితం ఆపేసింది. తీరా చూస్తే ఆ విద్యార్థినికి 715 మార్కులు రావడం గమనార్హం. ఇలాంటి విచిత్ర విన్యాసాలు చూశాకనైనా... మన పరీక్షా వ్యవస్థలో, ఉపయోగించే సాంకేతికతలో పారదర్శకత తీసుకురాక తప్పదు. అవసరమైతే వైద్య విద్యాలయాల్లో ప్రవేశాల కౌన్సెలింగ్‌ను వాయిదా వేసి, కూలంకషంగా దర్యాప్తు చేయాలి. అవకతవకలు జరిగాయంటూ వస్తున్న ఆరోపణలను పరిశీలిస్తున్న ఉన్నతస్థాయి ప్యానెల్ మరో వారంలో తన నివేదిక ఇవ్వనుంది. అది చేసే సిఫార్సుల మాట అటుంచితే, ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పెద్దలు ఈ వివాదంపై ఇప్పటి దాకా నోరు విప్పకపోవడం విషాదం. చదువుల నుంచి ఉద్యోగాల దాకా మన దేశంలో సమస్త పరీక్షలకూ లీకుల జాడ్యం, అవకతవకల మకిలి అంటుకుంది. గత అయిదేళ్ళలో 15 రాష్ట్రాల్లో మొత్తం 41 పేపర్ లీకుల వల్ల 1.4 కోట్ల మంది ఉద్యోగార్థులకు కష్టం, నష్టం కలిగాయి. ఇది మన వ్యవస్థకే సిగ్గుచేటు. బాగా చదువుకోవాలనుకున్న పసివారి భవిష్యత్తుకు సైతం ఈ పీడ తప్పకపోవడమే మరీ బాధాకరం. సమూల ప్రక్షాళనతో ఇలాంటి పరీక్షలను లోపరహితంగా మార్చడమే మార్గం.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలి



రాయల్ జర్నలిజం( రాయచోటి) జూన్13: రాయచోటి కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల విచ్చలవిడి ఫీజుల దోపిడిని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవ్, కోటేశ్వరరావు డిమాండ్ చేశారు . స్థానిక అన్నమయ్య జిల్లా కేంద్రం లోని జిల్లా విద్యాశాఖ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ ( ఏ.డి) ప్రసాద్ బాబు ను కలిసి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలవారు అడ్మిషన్ ఫీజు, స్కూల్ ఫీజు, యూనిఫామ్ ఫీజు, హాస్టల్ ఫీజు, తదితర ఫీజుల పేర్లతో లక్షలాది రూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి విచ్చలవిడిగా నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. అర్హత లేని ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలాది రూపాయలను విద్యార్థుల దగ్గరనుండి వసూలు చేసి నాణ్యమైన విద్యను అందించకుండా తీవ్రమైన ఒత్తిడికి గురిచేయడము వలన విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నవోదయ మరియు సైనిక్ కోచింగ్ సెంటర్ల మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి విద్యా సంవత్సరం నవోదయ మరియు సైనిక్ కోచింగ్ సెంటర్ల పేరుతో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కోచింగ్ సెంటర్లు 50 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తూ కనీస మౌలిక వసతులు కల్పించకుండా, పదవతరగతి, ఇంటర్మీడియట్ చదిన వారితో విద్యా బోధన చేయిస్తూన్నారని అన్నారు. వెంటనే అనుమతులు లేని నవోదయ, మరియు సైనిక్ కోచింగ్ సెంటర్లను మూసి వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐ.ఎస్.ఎఫ్ ) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐ.ఎస్.ఎఫ్ నాయకులు సతీష్ నాయక్, వాసుదేవ నాయక్, కుమార్ నాయక్,నరేష్,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయము, బాపట్ల

## జిల్లాస్థాయి క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ శిబిరము ఏర్పాటు



రాయల్ జర్నలిజం( బాపట్ల ) జూన్ 13 : బాపట్ల జిల్లాస్థాయిలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణ శిబిరము బాపట్ల జిల్లాలోని ఏరియా హాస్పిటల్ మరియు చీరాల ఏరియా హాస్పిటల్ నందు గురువారం నుండి జూన్ 15వ తేదీ వరకు మొదటి శిక్షణ తరగతులు నిర్వహించబడుచున్నవి. ఇవి మొత్తం ఆరు బ్యాచులుగా జూలై ఆరవ తేదీ వరకు నిర్వహించబడునని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఓ ప్రకటన లో తెలిపారు. ఈ శిక్షణ తరగతులు జిల్లాలోని వైద్యాధికారులు వెల్నెస్ సెంటర్స్ లో పనిచేయు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ లేక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ మరియు పట్టణ ప్రాంతాలలో పనిచేయు ఏఎన్ఎం లు అందరికీ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు మెడికల్ కాలేజీ విభాగం నోడల్ అధికారి డాక్టర్ బి. తిరుమల రావు కోఆర్డినేటర్ గా ఉన్నారన్నారు. ఈ శిక్షణ తరగతులను ఈరోజు అనగా జూన్ 13వ తేదీ ఉదయం 9 గంటలకు రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ ఫర్ అర్బన్ హెల్త్ సెంటర్స్ శ్రీమతి విజయలక్ష్మి, బాపట్ల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. ఎస్. విజయమ్మ ప్రారంభించారు. బాపట్ల జిల్లా వైద్యశాలల సమన్వయ అధికారి డాక్టర్. ఏ.వి. శేషు కుమార్, బాపట్ల జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్. టి. వెంకటేశ్వర్లు , బాపట్ల జిల్లా ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. ఎం. సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలి అంటే వృక్షాలు ఎంతో అవసరం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 13 : బాపట్ల మున్సిపల్ హై స్కూల్ ఆవరణలో ప్రపంచ పర్యావరణ వారోత్సవాలు సందర్భంగా ఎం.వి. సుధాకర్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష అధికారి గురువారం మొక్కలు నాటడం జరిగింది. ఆయన మాట్లాడుతూ వాతావరణంలో వస్తున్న మార్పులను, దాని వలన కలిగే నష్టాలను, మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. 13-06-2024 నుండి 19వ తేదీ వరకు రోజువారి నిర్వహించవలసిన కార్యక్రమం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు :ఎస్. నిరంజన్,డి. ప్రసాదరావు,బి. రాజశ్రీ ప్రధానోపాధ్యాయురాలు, పిడి.కె. శ్రీనివాసరావు, పి ఈ టి, రవికుమార్,ఆడే బుజ్జి,బి. మెజేష్, టి. శ్రీనివాసరావు , టి. మాణిక్యాలరావు లు పాల్గొన్నారు.

# ప్రజలకు నీతివంతమైన పాలన అందించాలి... ఎమ్మెల్యే వేగేశన

## పారిశుధ్యం, దోమల నివారణ పై పై ప్రత్యేక దృష్టి సారించాలి

## పట్టణ అభివృద్ధి మన ధ్యేయం



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూన్ 13 : పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళతామని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం పురపాలక సంఘం అధికారులతో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు తోలి రివ్యూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో దోమల బెడద అధికంగా ఉందని దోమల నివారణకు అధికారులు తీవ్ర కృషి చేయవలసిన బాధ్యత ఉందన్నారు. అవినీతి లేని పాలన అందించడానికి అధికారులు ముందుకు వెళ్లాలని సూచన చేశారు. పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి పురవీధులన్నీ పరిశుభ్రత ఉండేలా చూడాలన్నారు. అధికారులు బాధ్యతగా పనిచేసే ప్రజలకు జవాబుదారులుగా



నిలవాలని సూచనలు చేశారు. డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని ప్రజల నుంచి అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని ప్రతి రోజూ డ్రైనేజీలను పరిశుభ్ర పరుస్తూ దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అన్ని వార్డులను ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వెళుతున్నానని వివరించారు. పారిశుధ్య కార్మికులను ప్రజా ప్రతినిధులు,అధికారుల నివాసాలలో పనులకు పంపించకుండా ఉండాలని ప్రభుత్వ జీతాలు ఇస్తూ అధికారుల నివాసాలలో ప్రజాప్రతినిధుల నివాసాలలో పనులు చేయిస్తే సహించేది లేదన్నారు. స్వయంగా ప్రతి ఒక్క పాశుద్ధ్య కార్మికుడితో తాను మాట్లాడతానని పాశుద్ధ్య కార్మికుల సమస్యలు అన్నిటికీ పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అవినీతి లేని పాలన చేసి ప్రభుత్వానికి మంచి పేరు అధికారులు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రులకు అభినందనలు తెలిపిన ఏలూరి



రాయల్ జర్నలిజం(కారంచేడు) జూన్- 13 : ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ మంత్రివర్గంలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించనున్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాదు ను పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మారియు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరెంద్రవర్మ ఇరువురు కలిసి ఇరువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తమ సహచర శాసనసభ్యులకు క్యాబినెట్ పదవి దక్కడం అభినందనీయమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర మంత్రులు సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ విజయం సాధించడంతోపాటు పర్చూరు నియోజకవర్గం ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రివర్గంలో చోటు దక్కుతుందని పర్చూరు నియోజకవర్గంలోని ప్రజలంతా కొండంత ఆశతో ఎదురు చూశారు కానీ ఏలూరికి మంత్రి పెదవి దక్కకపోవటం తో పర్చూరు నియోజకవర్గ ప్రజలు నిరాశలో ఉన్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి.

# ప్రజలు మోటార్ వాహన చట్టాలపై అవగాహన కలిగిఉండాలి



రాయల్ జర్నలిజం( బాపట్ల ) జూన్ 13 : వాహన చోదకుకంత రోడ్డు భద్రత నియమాలు పాటించడం తో పాటు మోటారు వాహన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. జిలా ఎస్పి వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రదేశాలలో వాహన తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని, రోడ్డు భద్రత నియమాలు పాటించని వాహన చోదకులకు కౌన్సిలింగ్ నిర్వహించి చలానాలు విధించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు రోడ్డు భద్రత నియమాల గురించి, మోటార్ వాహన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలని, కారులలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఎక్కువ శాతం మరణాలు సంభవించాయన్నారు. రహదారులను దాటే సమయంలో, మలుపులు తిరిగే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నిర్దిష్ట వేగంతోనే వాహనాలను నడపాలని, పరిమితికి మించిన వేగంతో వాహనాలను నడిపి ప్రమాదాలకు గురి కావద్దని ఎస్పీ ప్రజలకు సూచించారు.



# సాగుకు సిద్ధమవుతున్న రైతులు



రాయల్ జర్నలిజం (కారంచేడు) జూన్- 13 : కారంచేడు మండలంలోని స్వర్ణ కుంకలమర్రు ,ఆదిపూడి కేశవరపాడు, దగ్గుబాడు తదితర గ్రామాల్లో రెండు రోజులుగా కురుస్తున్న చెదురు ముదురు వర్షాలతో రైతులు సాగుకు సన్నద్ధమయ్యారు. వేసవి లోతు దుక్కులు ముమ్మరంగా దున్నుకోవడం మొదలుపెట్టారు. వేసవి లోతు దుక్కులు దున్నుకోవడం వల్ల నేలలో చీడపీడలు నశించి పంట దిగుబడులు పెరుగుతాయని రైతులు అంటున్నారు కారంచేడు మండల వ్యాప్తంగా వేసవి లోతు దుక్కులు ముమ్మరంగా దున్నుకుంటున్నారు. వ్యవసాయ అధికారులు సలహాల మేరకు పచ్చ రొట్ట విత్తనాలను లోదుక్కులలో వేసుకుంటున్నామని అంటున్నారు.

# మానవసేవే మాధవసేవ



నరసాపురం ,జూన్ 13 (రాయల్ జర్నలిజం): పట్టణానికి చెందిన గాడి శివ గౌరీ మాట్లాడుతూ తాను ప్రతి సోమవారం సుమారు 20 మంది పేద వృద్ధులకు మరియు మహిళలకు తానే స్వయంగా వండి వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు ఆహార పంపిణీ చేస్తానని తెలిపారు . ప్రతి సోమవారం వృద్ధాశ్రమంలో కానీ లెప్రసీ హాస్పిటల్ లో కానీ పేదలకు ఆహారం పంపిణీ చేస్తానని ఇందులోనే తనకి ఎంతో సంతృప్తి ఉందని మానవ సేవే మాధవసేవ అని శివ గౌరీ అన్నారు . అదేవిధంగా జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం జాతీయ మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రజా సమస్యలు మహిళల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు .

# జై తెలంగాణ(జై భారత్) రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా నిత్యాచారి

## వ్యవస్థాపక అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్



హైదరాబాద్ : జై తెలంగాణ సమాచార హక్కు సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా హైదరాబాద్ కు చెందిన నిత్యాచారిని జాతీయ అధ్యక్షులు బి హెచ్ సుమి త్రానం దన్ నియమించారని ఏపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎం శివలక్ష్మి తెలిపారు .ఆమె హైదరాబాదు లో సమావేశం ఏర్పాటు చేసి ఆర్టిఐ 2005 చట్టంపై అవగాహన కల్పిస్తారని శివలక్ష్మి తెలిపారు .ఆమె ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని ఏపీ తెలంగాణలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని శివలక్ష్మి తెలిపారు .

# వెలిచేరు యు జి పాలెం నుండి వాడపల్లి 200 మంది పాదయాత్ర



ఆత్రేయపురం ,జూన్ 13 (రాయల్ జర్నలిజం): ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కొత్తపేట ఎమ్మెల్యేగా బండారు సత్యానందరావు గెలిచిన సందర్భంగా వెలిచేరు యూజీ పాలెం నుండి సుమారు 200 మంది వాడపల్లి వెంకటేశ్వర స్వామి సన్నిధికి చేరుకుని మొక్కుబడి తీర్చుకున్నారు వీరికి మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ఆత్రేయపురంలో స్వాగతం పలికి పాదయాత్రగా వాడపల్లి వెళ్లారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు కవల సత్తిబాబు మండల బీసీ సెల్ అధ్యక్షులు అయినం నాగరాజు సీనియర్ నాయకులు మిద్దె శ్రీరామమూర్తి అయినం అప్పారావు వెంకట్రావు కొండేటి సత్తిబాబు

# ఆగని టీడీపీ అరాచకాలు

## కేతరాజుపల్లిలో శీలం లోవలక్ష్మిపై టీడీపీ నాయకుల దాడి



రావులపాలెం ,జూన్ 13 (రాయల్ జర్నలిజం): మండలం కేతరాజుపల్లి గ్రామంలో గతంలో వైసీపీ తరపున వార్డ్ మెంబర్ గా పోటీ చేశారనే అక్కసుతో శీలం లోవలక్ష్మి ఇంతో ఒంటరిగా ఉన్న సమయంలో స్థానిక టీడీపీ నాయకులు కాసా విద్యాసాగర్ ఆయన సోదరులు మరియు కుటుంబసభ్యులతో కలిసి భౌతిక దాడికి పాల్పడ్డారు.ఇంట్లో సామానులు ధ్వంసం చేసి ఆమెను పిడిగుద్దులతో గాయపరిచారు. పైపెచ్చు టీడీపీ వారిపై వైసీపీ దాడులు అని పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం గ్రామస్తులను విస్మయానికి గురిచేసింది.విషయం తెలుసుకున్న కొత్తపేట నియోజకవర్గ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి కొత్తపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు చికిత్స పొందుతున్న బాధిత వైసీపీ నాయకురాలిని పరామర్శించి ధైర్యం చెప్పారు.టీడీపీ నాయకుల ఆగడాలకు అంతు పొంతూ లేకుండా పోతుంది అని, సాటి బీసీ మహిళ వైసీపీ తరపున పోటీ చెయ్యకూడదా? చేస్తే ఇలా దాడులకు పాల్పడతారా అని అన్నారు.అధికారం ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు చేస్తే ప్రజలు మరలా ఛీకొట్టే రోజులు వస్తాయని, వాళ్ళు అన్ని గమనిస్తారని గుర్తెరిగి ప్రవర్తించాలి అని,ఇలాగే పులిదిండి గ్రామంలో వై.సి.పి కార్యకర్త ముండెల్లి నాగరాజు అనే యువకుడిపై బీరుసీసాతో దాడిచేసి తలపై గాయపరిచారని, ఇలాంటి వికృతక్రీడలు తగ్గించుకుని ప్రజలకోసం పని చెయ్యాలని హితవు పలికారు.కార్యకర్తలకు అండగా ఉంటామని చిర్ల జగ్గిరెడ్డి భరోసా కల్పించారు.

# డాక్టరేట్ పొందిన వేణు గోపాల్

భీమవరం, ,జూన్ 13 రాయల్ జర్నలిజం):డిఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం చెందిన డా. కే. వేణు గోపాల్ కు ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా .యం. అంజాన్ కుమార్ తెలిపారు. డా.. కే. వేణు గోపాల్ డిజైన్ అండ్ ఎనాలిసిస్ అఫ్ మ్యూచువల్ కప్లింగ్ రిడక్షన్ ఇన్ మైమో యాం టెన్నాస్ అనే అంశంపై పరిశోధనలకు గాను డాక్టరేట్ ప్రధానం చేసారని అన్నారు . డా. కే. వేణు గోపాల్ ను కళాశాలఅధ్యక్షులు గోకరాజు వెంకట నరసింహరాజు మరియు కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు) అభినందించారు. వారు మాట్లాడుతూ డిఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు మరియు డాక్టరేట్ కోసం పరిశోధనలు చేస్తున్న అధ్యాపకులకు ఎల్లవేళలా ప్రోత్సాహం ఉంటుందని, ఇంజనీరింగ్ విద్యలో ఇలాంటి అత్యంత అనుభవజ్ఞులైన



మరియు డాక్టరేట్ పొందిన అధ్యాపకులతో తమ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యను బోధిస్తున్నామని తెలిపారు.

# ఏపీ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేసిన ఎన్ డి ఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు

ఉదయాక్షరం ప్రతినిది ( బాపట్ల )జూన్ 13 : ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ప్రజలకు మేలు చేసిన ఎన్.డి.ఎ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని బాపట్ల బార్ అసోసియేషన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. సత్య ప్రసాద్ తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టం -2023 ను రద్దు చేయమని రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు 100 రోజులకు పైగా ఉద్యమం చేశారని, ఈ ఉద్యమంలో బాపట్ల బార్ అసోసియేషన్ సభ్యులు అందరూ కూడా పాల్గొని వివిధ రూపాలలో ఆందోళన చేశారని, ఎన్నికలు రావటం తో కోడ్ కారణంగా ఉద్యమం తాత్కాలికంగా నిలుపుదల చేశామనిఅన్నారు. ఐతే నేడు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అయిన ఎన్ డి ఏ ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సదరు ప్రజా విరుద్ధమైన ఏపీ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని ఎన్నికలముందు హామీ ఇచ్చిన విధంగా అధికారం లోకి రాగానే రద్దు చేసి మాట నిలుపుకున్నారని, బాపట్ల బార్ అసోసియేషన్ సభ్యులు గురువారము స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద నూతన



ప్రభుత్వానికి బహిరంగంగా కృతజ్ఞతలు తెలియజేసినా రు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. సత్య ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్స్,జి. సువర్ణ నాగమోహిని, భీమా లీలా కృష్ణ( మాజీ అధ్యక్షులు)డి.కిషోర్ బాబు, ఇమ్మడిశెట్టి సతీష్,బండి రామ్మూర్తి,దుద్దుకూరి శ్రీరామ్మూర్తి, ఏటి. నటరాజన్, కట్ట కొర్నిలియా,వై.నరేష్ బాబు, కె.అవినాష్, కె.నాగలక్ష్మి, ఆర్.వెంకటేశ్వర్లు, కె.లక్ష్మీనారాయణ, ఎల్.సాంబయ్య, చిరంజీవి మార్కండేయులు, శ్రీనివాసరావు, డి.ఫిలిప్స్ , బాలు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# స్టూడెంట్ కిట్ పంపిణీ ఎంఈఓ హేమలత



రాయల్ జర్నలిజం( రామసముద్రం) జూన్ 13: రామసముద్రం మండలకేంద్రంలో గురువారం జడ్పీ హైస్కూల్ నందు ఎం ఈ ఓ హేమలత ఎం ఈ ఓ 2 ఆంజనేయులు ఎచ్ ఎం చిట్టి బాబు తూర్పు పాఠశాల ఎచ్ ఎం హేమలత స్టూడెంట్ కిట్ అందజేశారు.వీరు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించి. ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ముందుంటారన్నారు ప్రభుత్వం విద్య కోసం ఎంత ఖర్చుఅయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు, అన్ని పాఠశాలలో ఇంగ్లీష్ మీడియా విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎన్రోల్మెంట్ను పెంచి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ హేమలత ఎం ఈ ఓ 2 ఆంజనేయులు,ఎచ్ ఎం చిట్టిబాబు,ఎచ్ ఎంహేమలత, పి ఇ టి చంద్ర,సిఆర్పిలు దామోదర్,హరి,సుధాకర్ రెడ్డి, నాగరాజు అనిత,రామాంజులు నారాయణ స్వామి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాముడికి మంత్రి పదవి ... రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ



రాయల్ జర్నలిజం (రయచోటి) జూన్ 13: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి నిన్న జరిగినటువంటి అసెంబ్లీ మంత్రివర్గ విస్తరణలో రాంప్రసాద్ రెడ్డి గారికి గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాంప్రసాద్ రెడ్డి గారికి మంత్రి పదవి వి ఇవ్వడం అనేది శుభ సందర్భంగా ఈరోజు అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హాస్పిటల్లో ఉండబడినటువంటి పేషెంట్లకు అక్కడ కేక్ కట్ చేసి పండ్లు బెడ్లు పంపిణీ చేయడం జరిగింది వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి గౌరవ అధ్యక్షులు గణపతి రాష్ట్ర సలహాదారులు పరశురాం సారు వీరి ఆదివారంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి వికలాంగుల కుటుంబాల పట్టించుకున్న పాపాన పోవడం లేదు రెండు సంవత్సరాలు కరోనా వస్తే మూడు వేలు పింఛను మాత్రం తప్ప వేరే సహాయసహారాలు ప్రభుత్వాలు ఏమీ సహరించలేదని ఇప్పుడు 2024లో మళ్లీ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసినాడు మా కుటుంబాలు ఆయన కోసము ఎదురుచూస్తున్నారు 6000 పింఛన్ అయితేనే అదేవిధంగా వికలాంగులకు కాలనీలైతేనే బస్సు పాసులు కూడా పర్సెంటేజీతో సంబంధం లేకుండా ఫ్రీగా చేయాలని మూడు చక్రాల మోటార్ బైకులు వారికి కావలసిన ఎవరెవరికి ఏమి కావాలో అవన్నీ కూడా చంద్రబాబు నాయుడు గారు వికలాంగుల పైన దయాదాచనాలు ఉంచి వికలాంగుల కుటుంబాలను ఆదుకోవాలని ఈ సమావేశంలో ఆయన తెలియజేశారు.

# లక్షల మంది చూపు తొలి సంతకం వైపు



రాయల్ జర్నలిజం(లక్కిరెడ్డిపల్లె) జూన్ 13 : తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టిలో తొలి సంతకమైన డీఎస్సీ పై అభ్యర్థులు ఆశాజనకంగా ఉన్నారు. అందుకు కారణం గత ప్రభుత్వం రెండు పర్యాయములు టెట్ మాత్రమే నిర్వహించి డీఎస్సీకి నోచుకోకపోవడం డీఎస్సీ అభ్యర్థులను తీవ్రంగా నిరాశపరిచింది .కావున లక్షల సంఖ్యలో నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో తొలి సంతకం డీఎస్సీ పేర్కొనడం ప్రభుత్వం అధికారంలోనికి రావడం ఎంతోమంది డిఎస్సీ అభ్యర్థులకు తమ కల సహకారం అయ్యే రోజులు దగ్గరలో ఉన్నాయని ఆశాజనకంగా ఉన్నారు.

# వంకను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి సిపిఐ

రాయల్ జర్నలిజం ( రామాపురం) జూన్ 13 : అన్నమయ్య జిల్లా రామాపురం మండలం బండపల్లి గ్రామ పరిధిలోని 194, 200 సర్వే నెంబర్లు గల ప్రభుత్వ వంకను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు అన్నారు సిపిఐ బృందం గురువారం ఆక్రమణకు గురైన వంక ప్రాంతాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటి ప్రభుత్వ హయాంలో పలుకుబడి కలిగిన వ్యక్తులు కొందరు దళితుల భూములకు డబ్బు ఎరా చూపి కారు చౌకగా కాచేశారు ఆ చుట్టూ ఉన్న ప్రభుత్వ వాగులు, వంకలను సైతం కబ్జా చేసి వారి ఇష్టానుసారం కంచెలు వేస్తూ చుట్టుపక్కల రైతులకు ఇబ్బందులు గురిచేస్తున్న ఈ భూ కబ్జాదారులపై రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వ వాగులను భూములను కాపాడాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భూమి



కోల్పోయిన రైతులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వాసు కుమార్ ప్రసాద్ సతీష్ నాయక్ రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభించిన మాజీ ఎంపీ సుగువాసి పాలకొండ రాయుడుయుడు



రాయల్ జర్నలిజం (రాయచోటి) జూన్ 13: శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన సుగవాసి పాలకొండరాయుడు ,సుగవాసి బాలసుబ్రమణ్యం ,సుగవాసి ప్రసాద్ బాబు రాయచోటి పట్టణం లో మాసాపేట హైస్కూల్ ప్రక్కన నూతనంగా శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్



స్కూల్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి స్కూల్ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మాజీ ఎంఎల్ఏ మాజీ ఎంపి సుగవాసి పాలకొండరాయుడు మరియు రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం ,రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రారంభోత్సవం చేశారు.

# కొత్తవారికి తంబళ్లపల్లె టీడీపీ ఇన్చార్జి..?



రాయల్ జర్నలిజం (కురబలకోట) జూన్ 13: తంబళ్లపల్లె టీడీపీలో ప్రక్షాళనకు అధిష్టానం శ్రీకారం చుట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఎన్నికల్లో జయచంద్రారెడ్డి పేలవ ప్రదర్శనపై అధిష్టానం గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇలాంటి తరుణంలో జయచంద్రారెడ్డిని పక్కనపెట్టి తంబళ్లపల్లె ఇన్చార్జి బాధ్యతలు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి పేరును పరిశీలనలోకి తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమైతే త్వరలోనే తంబళ్లపల్లెకు మంచిరోజులు వచ్చినట్లేనని టీడీపీ కేడర్ భావిస్తోంది. విజయభాస్కర్ చౌదరి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నా పార్టీకి ఎనలేని సేవ చేయడంలో ముందున్నారు. తంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గాల్లో ఆయన

## జయచంద్రారెడ్డికి అవకాశం లేనట్లేనా..?

చేస్తున్న సేవలు అమోఘం. పార్టీకి దారాళంగా విరాళాలు ఇవ్వడమే కాకుండా ఎంతోమంది పేదలను ఆదుకోవడంలోనూ ఆయనది అందెవేసిన చెయ్యి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సమైక్యాంధ్ర ఉద్యమం పోరాటానికి ఊపిరిపోసింది మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలే. ప్రతి రోజూ మదనపల్లె పట్టణం, అంగళ్లులో ఏదో ఒక కార్యక్రమం చేయిస్తూ ఉద్యమ స్ఫూర్తిని చాటుకున్నారు. సమైక్యాంధ్ర ఉద్యమంతో జీతాలు రాక ఇబ్బంది పడుతున్న కార్మికులు, చిరుద్యోగులను అక్కున చేర్చుకుని బియ్యం, డబ్బులు అఃదజేసి అందర్నీ ఆదుకొని ఆరాధ్య దైవం అయ్యారు. ఒకప్పుడు ఎంతో కీర్తి గడించి.. మన జాతీయ గీతం జనగణమనను తొలిసారిగా ఆలపించిన చరిత్ర కలిగి.. కాలక్రమేణా నిర్లక్ష్యానికి గురై వెంటిలేటర్ పై ఉన్న మదనపల్లె బి.టి.కళాశాల కరస్పాండెంట్ గా పగ్గాలు చేపట్టి కోట్లాది రూపాయల సొంత నిధులతో పూర్వ వైభవాన్ని తెచ్చిన ఘనత విజయభాస్కర్ చౌదరిదే. ఇటీవల జరిగిన ఎన్నికల్లోనూ అభ్యర్థులందరినీ ఆర్థికంగా ఆదుకుని భుజం తట్టి ముందుకు నడిపించారు. ఆయన సేవలు.. దాతృత్వం.. ఉదారత్వాన్ని గుర్తించిన అధిష్టానం మదిలో ఆయన ఉన్నట్లు టీడీపీ ఉన్నతస్థాయి కేడర్ నుండి అందిన విశ్వసనీయ సమాచారం. తంబళ్లపల్లె నాయకులు, కార్యకర్తలు సైతం ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నట్లు ఆ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అన్యులు, విశ్వానరహితులకు అవకాశాలు కల్పించి విశ్వాసపాత్రులతో ఒకవైపు పార్టీ, మరోవైపు పార్టీ కేడర్ బలపడే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# తెలంగాణ బీజేపీ పార్టీ అధ్యక్ష పదవి ఈ నాయకుడికే ?

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు హాట్ టాపిక్ గా మారాయి. కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణ నుంచి ఇద్దరికీ ఛాన్స్ వచ్చింది. పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి కేబినెట్ హోదా దక్కగా, కరీంనగర్ఎంపీ బండి సంజయ్ కు సహాయ మంత్రి పదవి ఇచ్చారు.తెలంగాణ నుంచి మొత్తం ఎనిమిది మంది ఎంపీలు గెలవగా.... ఇందులో కేవలం ఇద్దరికీ మాత్రమే పదవులు వచ్చాయి. మిగతా 6 మంది కేంద్రమంత్రి పదవి ఆశించి భంగపడ్డారు. పదవులు రాని మిగతా 6 మంది పరిస్థితి ఏంటన్న చర్చ మొదలైంది.వీరికి కేంద్రమంత్రి పదవులు గ్యారెంటీ అంటూ మొదటి నుంచి ఈటల రాజేందర్, డీకే అరుణ పేర్లు బాగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. కానీ అధిష్టానం మాత్రం ముందు నుంచి పార్టీని అంటిపెట్టుకొని ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ వైపు మొగ్గు చూపింది. దీని ద్వారా పార్టీని నమ్ముకున్న వాళ్లకు ఎప్పుడు అన్యాయం జరగదన్న సంకేతాలు పంపింది. అలాగే కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పకనే చెప్పేశారు. బిజెపి పెద్దలు గెలిచిన ఎనిమిది మంది ఎంపీలలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ మాత్రమే రాజకీయంగా పార్టీలో పుట్టి పెరిగారు.మిగతావారు ఏదో ఒక పార్టీలో పనిచేసి బిజెపి కండువా కప్పుకున్నవారే.ఇలాంటి నేపథ్యంలో.... కేంద్ర మంత్రిత్వ శాఖలు కేవలం బండి సంజయ్ అలాగే కిషన్ రెడ్డిలకు మాత్రమే వివరించాయి. మిగతా ఆరుగురికి మాత్రం మొండి చేయి చూపించింది మోడీ ప్రభుత్వం. ఇక పదవి రాని వారిలో... ఒకరికి తెలంగాణబిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి రాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఇందులో మొదటి వరుసలో ఈటెల రాజేందర్, డీకే అరుణ పేర్లు ముందుగా వినిపిస్తున్నాయి. వీరిద్దరూ కాకపోతే... నిజామాబాద్ బిజెపిఎంపీ ధర్మపురి అరవింద్ పేరును పరిశీలన లోకి తీసుకునే ఛాన్స్ ఉంది. అయితే.... ఇందులో ఈటెల రాజేందర్ కు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చే ఛాన్స్ ఉంది. ఎందుకంటే గతంలో మంత్రిగా, ఉద్యమ నాయకుడిగా పనిచేశారు ఈటల రాజేందర్. అలాగే బీసీ ముదిరాజు బిడ్డ. బీసీపార్టీ అని చెప్పుకునే బిజెపి పార్టీ... ఈటెల రాజేందర్ కు ఆ పదవి కట్టబెడితే... చాలా ప్లస్ అవుతుందని భావిస్తోందట. త్వరలోనే దీనిపై ప్రకటన కూడా చేయనుందట

# తొలిసారి ఎమ్మెల్యే.. ఆపై అమాత్య యోగం



నిడదవోలు: నిడదవోలు నియోజకవర్గంగా ఆవిర్భవించి 15 ఏళ్లు కాగా తొలిసారి మంత్రి పదవి దక్కింది.ఇంతవరకు నాలుగుసార్లు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. గత మూడు ఎన్నికల్లో బెర్తు దక్కలేదు. ప్రస్తుతం కూటమి తరఫున పోటీచేసిన జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మంత్రిగా అవకాశం లభించింది. 2009, 2014లో తెదేపా నుంచి పోటీచేసిన బూరుగుపల్లి శేషారావు విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో ఓటమి చెందారు. ప్రస్తుతం తెదేపా నియోజకవర్గం సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో తెదేపా, జనసేన, భాజపా కూటమిగా ఏర్పాటు కావడంతో ఇక్కడి టికెట్ అనూహ్యంగా జనసేనకు కేటాయించారు. రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గం టికెట్ ఆశించిన దుర్గేష్‌కు జనసేన నుంచి పోటీచేసే అవకాశం లభించింది. దీంతో మార్చిలోనే నిడదవోలు వచ్చి తెదేపా సమన్వయకర్త బూరుగుపల్లి శేషారావుతో సమన్వయం చేసుకుని ప్రచారం ప్రారంభించారు. శేషారావు పూర్తిగా సహకరించి అన్ని గ్రామాల్లో సంయుక్తంగా ప్రచారం నిర్వహించారు. ఇలా దుర్గేష్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో శేషారావు కృషి ఎంతో ఉంది. బుధవారం కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలోని కేసరపల్లి వద్ద జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ దుర్గేష్‌తో మంత్రిగా ప్రమాణం చేయించడంతో నియోజకవర్గం వ్యాప్తంగా సంబురాలు అంబరాన్నంటాయి.

**అంతా రికార్డుల మయమే..**

ఈసారి నిడదవోలు నియోజకవర్గమంలో రికార్డుల నమోదయ్యాయి. జనసేన అభ్యర్థిగా కందుల దుర్గేష్ కేవలం రెండు నెలల ముందు రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా రావడం.. వచ్చిన అనంతరం హడావిడిగా ప్రచారంలోకి దిగడం.. గత మూడు ఎన్నికల్లో ఎవరికీ రానంత మెజార్టీతో విజయం సాధించి మంత్రివర్గంలో స్థానం పొందడం అన్నీ రికార్డులుగా నమోదయ్యాయి. 2019 నుంచి ఎమ్మెల్యేగా ఉన్న జి.శ్రీనివాస్‌నాయుడు నిడదవోలు నియోజకవర్గం నుంచి మూడుసార్లు పోటీచేసి ఒక్కసారి మాత్రమే విజయం సాధించారు. 2009 లో కాంగ్రెస్ అభ్యర్థిగా, 2024లో వైకాపా అభ్యర్థిగా ఓటమిపాలయ్యారు.

# జూరాలను తాకిన కృష్ణమ్మ



హైదరాబాద్ : జూరాలకు వరద ప్రవాహం మొదలైంది. ఎగువ కృష్ణ ప్రాంతం కర్నాటక, మహారాష్ట్ర నుంచి క్రమ క్రమంగా వరద ఉధృతి పెరుగుతోంది.ప్రతి రోజూ 7735 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌లోకి చేరుతోంది. వరద ఉధృతి మరింత పెరిగి సగం వరకు నీటి మట్టం చేరితే ఆయకట్టుకు నీరు వదిలే అవకాశాలు ఉన్నాయి. కృష్ణానది ఎగువ ప్రాంతాన కురుస్తున్న వర్షాలకు జూరాలకు వరద నీరు వచ్చి చేరుతోంది. వరదల వల్ల 1.5టిఎంసిల నుంచి నీటిమట్టం 2.495 టిఎంసిలకు నీటి మట్టం చేరుకుంది. రిజర్వాయరు మొత్తం నీటిమట్టం 9.647 టిఎంసిలు. ప్రతి రోజూ లక్ష క్యూసెక్కుల నీరు వచ్చి చేరితే.వారం రోజుల్లో రిజర్వాయరు నిండుతుందని సాగునీటి అధికారులు చెబుతున్నారు. నీరు తక్కువగా వస్తుండటంతో స్పిల్‌వే, విద్యుత్, కాల్వలకు నీటిని వదలడం లేదు. పుష్కలంగా వరదలు వస్తే.. కెఎల్ఐ, జూరాలతోపాటు ఇతర ప్రాజెక్టుల కింద మొత్తం ఎనిమిది లక్షల ఎకరాలు సాగవుతుంది. గత రబీలోనూ ఆశించిన స్థాయిలో సాగు నీరు అందలేదు. ఈసారి ముందస్తుగా వర్షాలు వస్తే.. వరితో పాటు ఆరుతడి పంటల సాగు కూడా పెరిగే అవకాశం ఉంది.

# ఆ జిల్లా నుంచి ఏక్ నిరంజన్, సీఎం పదవి మాత్రమే, చంద్రబాబు మార్క్ రాజకీయం !



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ప్రభుత్వం కొలువుతీరడంతో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రులు, మహారాష్ట్ర సీఎం, రజనీకాంత్, చిరంజీవితో పాటు పలు పార్టీల నాయకులు, సినీరంగ ప్రముఖులు కొత్త ప్రభుత్వంలోని పెద్దలు అందరికి శుభాకాంక్షలు తెలిపి వారిని వేదిక మీదే స్వయంగా అభినందించారు.చిత్తూరు జిల్లాలోని కుప్పం నియోజక వర్గం నుంచి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేగా గెలిచి ఈ రోజు ఆంధ్రప్రదేశ్ కు సీఎం అయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పుంగనూరులో మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, తంబళపల్లె నుంచి పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి వైసీపీ ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. మిగిలిన అన్ని నియోజక వర్గాల్లో టీడీపీ ఎమ్మెల్యేలు, తిరుపతిలో జనసేన ఎమ్మెల్యే విజయం సాధించాడంతో ఆ రెండు పార్టీల జెండాలు రెపరెపలాడుతున్నాయి.అయితే ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి చంద్రబాబు మాత్రమే సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. చిత్తూరు జిల్లాకు ఒక్క మంత్రి పదవికూడా రాలేదు. పలమనేరు నుంచి మాజీ మంత్రి ఎన్ అమరనాథ రెడ్డి విజయం సాధించారు. గతంలో అమరనాథ రెడ్డి మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ఇక పీలేరు నుంచి మాజీ సీఎం ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి తమ్ముడు నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.చిత్తూరు జిల్లాలో అమరనాథ రెడ్డి, లేదా కిశోర్ కుమార్ రెడ్డికి మంత్రి పదవి గ్యారెంటీ అని అందరూ అనుకున్నారు. అయితే చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు నుంచి ఒక్కరికి కూడా మంత్రి పదవి రాకపోవడంతో టీడీపీ నాయకులు నిరాశ చెందుతున్నారు. ఇక తిరుపతి నుంచి రెండో సారి ఎమ్మెల్యేగా విజయం సాదించిన జంగాలపల్లె శ్రీనివాసులు కూడా జనసేన కోటాలో మంత్రి పదవి దక్కించుకోవాలని అనేక ప్రయత్నాలు చేశారని తెలిసింది.మొత్తం మీద చిత్తూరు జిల్లాలో చంద్రబాబు తప్పా మరెవ్వరూ మంత్రి పదవులు దక్కించుకోలేదు. అయితే సీఎంగా నేను ఉన్నాను కదా, మీకు ఏం కావాలో చెప్పండి చేస్తాను అని చంద్రబాబు నాయుడు టీడీపీ ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారని తెలిసింది. మొత్తం మీద ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చంద్రబాబు సీఎంగా ఉండటంతో మరెవ్వరికి మంత్రి పదవులు దక్కలేదు. చిత్తూరు జిల్లాకు చెందిన కొందరు ఎమ్మెల్యేలకు నామినేటెడ్ పదవులు ఇస్తారని తెలిసింది.

# పైనొక రైలు.. కిందొక రైలు



హైదరాబాద్: పైన రైలు.. కింద రైలు.. అలాంటి వంతెనలు మన దేశంలో తక్కువ. ఒక రైలు మార్గాన్ని మరో మార్గం క్రాస్ చేసే సందర్భాల్లో వీటి అవసరమున్నా.. ఆర్థిక భారం, ఇతర కారణాలతో నిర్మించడం లేదు. అయితే క్రాసింగ్ సమయంలో ఇతర రైళ్లను ఆపేయాల్సిన పరిస్థితి ఉండటాన్ని ఈ మధ్య సీరియస్‌గా తీసుకున్న రైల్వేశాఖ.. 'రైల్ ఓవర్ రైల్ బ్రిడ్జ్'ల నిర్మాణంపై దృష్టి సారించింది.గత ఏడాది దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో ని విజయవాడ సెక్షన్ పరిధిలో గూడూరు-మనుబోలు మధ్య 2.2 కిలోమీటర్ల నిడివితో ఇలాంటి వంతెనను నిర్మించారు. తాజాగా సికింద్రాబాద్-కాజీపేట మార్గంలో పగిడిపల్లి స్టేషన్ సమీపంలో ఈ తరహా బ్రిడ్జి నిర్మించాలని నిర్ణయించారు.సికింద్రాబాద్ నుంచి నడికుడి మీదుగా గుంటూరు వైపు వెళ్లే రైళ్లు.. కాజీపేట మార్గాన్ని క్రాస్ చేసేచోట నిర్మించనున్నారు. వంతెన ఒక్కటే కాకుండా దానికి అనుసంధానంగా కొంత మేర అదనపు ట్రాక్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు. మొత్తంగా రూ.180 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు.

**రెండు మూడు మార్గాల సమస్య తీరేలా..**

ప్రస్తుతం సికింద్రాబాద్-కాజీపేట మధ్య, నడికుడి మీదుగా సికింద్రాబాద్-గుంటూరు మధ్య నిత్యం 450 వరకు రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. అందులో 150కిపైగా గూడ్స్ రైళ్లు ఉంటున్నాయి. సికింద్రాబాద్ నుంచి గుంటూరు వైపు వెళ్లే రైళ్లు పగిడిపల్లి స్టేషన్ దాటిన తర్వాత కాజీపేట మార్గాన్ని క్రాస్ చేసి మళ్లాల్సి ఉంటుంది. దీంతో ఏదైనా రైలు నడికుడి వైపు క్రాస్ చేయాలంటే.. సికింద్రాబాద్-కాజీపేట మార్గంలోని రైళ్లను ఎక్కడో ఓ స్టేషన్‌లో కాసేపు నిలిపేయాల్సి వస్తోంది.ఇక భవిష్యత్తులో సికింద్రాబాద్-గుంటూరు మార్గాన్ని రెండు లైన్లకు విస్తరించనున్నారు. ఆ మార్గంలో ప్రయాణికులు, గూడ్స్ రైళ్ల సంఖ్య పెరగనుంది. మరోవైపు విష్ణుపురం-మోటుమర్రి మధ్య 89కిలోమీటర్ల మేర సరుకు రవాణా రైలు మార్గం ఉంది. ఇది సికింద్రాబాద్-కాజీపేట, సికింద్రాబాద్-గుంటూరు లైన్లను అనుసంధానించే మార్గం కావటం విశేషం.ప్రస్తుతం సరుకు రవాణా రైళ్లకే పరిమితమైన ఈ మార్గంలో భవిష్యత్తులో ప్యాసింజర్ రైళ్లను తిప్పాలనే ప్రతిపాదన ఉంది. అప్పుడు పగిడిపల్లి వై జంక్షన్ వద్ద రైల్వే ట్రాఫిక్ బాగా పెరగనుంది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని.. క్రాసింగ్ వద్ద రైళ్లు జామ్ కాకుండా రైల్ ఓవర్ రైల్ బ్రిడ్జి (ఆర్ఓఆర్‌బీ)కి ప్లాన్ చేశారు. అది పూర్తయితే రైళ్లు నిరీక్షించే ఇబ్బంది తప్పుతుంది. ప్రయాణ సమయం కొంత తగ్గుతుంది.

**1,400 మీటర్ల ఎలివేటెడ్ మార్గం**

ప్రస్తుతం ప్రతిపాదించిన రైల్ ఓవర్ రైలు బ్రిడ్జికి సంబంధించిన మార్గం మొత్తం ఐదున్నర కిలోమీటర్లు ఉంటుంది. ఇది సికింద్రాబాద్-కాజీపేట మార్గంలో బీబీనగర్ స్టేషన్ దాటిన తర్వాత.. పగిడిపల్లి స్టేషన్‌కు 600 మీటర్ల ముందు మొదలవుతుంది. ప్రస్తుత లైన్‌కు అదనంగా మరో లైన్ అక్కడ మొదలవుతుంది. అది పగిడిపల్లి స్టేషన్ దాటిన తర్వాత గుంటూరు వైపు మళ్లుతుంది.సికింద్రాబాద్-గుంటూరు లైన్‌లోని బొమ్మాయిపల్లి స్టేషన్ సమీపంలో ప్రధాన లైన్‌కు కలుస్తుంది. ఈ ఐదున్నర కిలోమీటర్ల లైన్‌లో 1,400 మీటర్ల మేర ఎలివేటెడ్ మార్గం ఉంటుంది. దీనికి ఇప్పటికే భూసేకరణ ప్రక్రియ మొదలైంది. భూసేకరణ ముగిసేలోపు వంతెన భాగాన్ని నిర్మించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పవన్ కల్యాణ్ పిఠాపురం, ఇది అసలు కథ, కావాలంటే చెక్ చేసుకోండి, వైసీపీ ?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కొలువుతీరింది. బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో పాటు మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు.ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజక వర్గం కుప్పంతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ విజయం సాధించిన పిఠాపురంలో పండగ వాతావరణం నెలకొనింది.చంద్రబాబు అడ్డా కుప్పం అని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. ఇక పవన్ కల్యాణ్ కు రాజకీయ భిక్ష పెట్టిన పిఠాపురం గురించి నేడు తెలుగు రాష్ట్రాలతో పాటు తెలుగు వారు నివాసం ఉంటున్న దేశ, విదేశాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇక ముఖ్యంగా పిఠాపురం ప్రజలు బుధవారం పండుగ చేసుకుంటున్నారు. పిఠాపురంలో పవన్ కల్యాణ్ కు ఓటు వేసిన ప్రతి ఇంటిలో ఈ రోజు తీపి పదార్థాలు వండుకుని అందరితో కలిసి హ్యాపీగా గడుపుతున్నారు.పిఠాపురంలో వంగా గీత కోసం పని చేసిన వైసీపీ కార్యకర్తలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే అవమానంగా బావించి దాక్కోని దాక్కోని తిరుగుతున్నారని తెలిసింది. ఎమ్మెల్యేగా గెలిపించి ఈ రోజు ఉప ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టిన పిఠాపురం ప్రజలకు ఏం చెయ్యాలి అని పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఆలోచిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు గుర్తింపు తెచ్చిన నియోజక వర్గంగా పిఠాపురం చరిత్రలో నిలిచిపోతుంది.పిఠాపురం కాబోయే ఎమ్మెల్యే వంగా గీతా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వంగా గీతా అంటూ కార్లు, బైక్ లకు స్టిక్కర్లు వేసుకుని తిరిగిన వైసీపీ నాయకులు, ఆ పార్టీ కార్యకర్తల అడ్రస్ గల్లంతు అయ్యింది. ఇక పిఠాపురానికి పవన్ కల్యాణ్ ఏం న్యాయం చేస్తాడు ?, ఆ నియోజక వర్గం ప్రజలను ఎలా ఆదుకుంటారు ? అనే ప్రశ్న తెలుగు వారు నివాసం ఉంటున్న ప్రతి చోటా చర్చ జరుగుతోంది. మాకు ఇక మంచి రోజులు మొదలైనాయని పిఠాపురం ప్రజలు జోరుగా సంబరాలు చేసుకుంటున్నారు.

# 170 ఏళ్లలో ఎవరి వల్ల కాని రికార్డు సాధించిన ఈ రైతు బిడ్డ గురించి తెలుసా?



అమరావతి : కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అని అంటారు. పేదరికంలో పుట్టచ్చు గాక కానీ ఆ పేదరికాన్ని జయించి పెద్దరికాన్ని నిలబెట్టుకునే శక్తి ఎవరికి వాళ్ళే సమకూర్చుకోవాలి.పేదరికం నుంచి పెద్దరికానికి ఎదగడం అనేది అందరికీ సాధ్యం కాదు. చాలా తక్కువ మందికి మాత్రమే అది సాధ్యపడుతుంది. అలాంటి వారిలో ఈ రైతు బిడ్డ ఒకరు. ఈమె 170 ఏళ్ల చరిత్రను తిరగరాశారు. అసలు అప్పటి వరకూ ఏ మహిళ వల్ల సాధ్యం కానిది ఈమె చేసి చూపించారు. ఒక కొత్త చరిత్రను లిఖించారు. 1790 తర్వాత ఆ జిల్లాకి మహిళా కలెక్టర్ రావడం అదే తొలిసారి. 170 ఏళ్లలో అప్పటి వరకూ ఒక్క మహిళా కలెక్టర్ కూడా లేరు. ఈమె రాకతోనే ఆమె ఆ జిల్లాకు మొదటి కలెక్టర్ అయ్యారు. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యేవారికి ఈమె కథ స్ఫూర్తిగా నిలుస్తుంది.అనగనగా మహారాష్ట్రలోని ఒక గ్రామం. ఆ గ్రామంలో రైతు కుటుంబంలో ఒక పాప జన్మించింది. ఆ పాప కుటుంబం చిన్నప్పటి నుంచి పేదరికాన్ని అనుభవించింది. ఆమెకు 9 ఏళ్ల వయసున్నప్పుడు ఆమె తండ్రి పడే స్ట్రగుల్స్ ని ఆ పాప కళ్లారా చూసింది. రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ఆమె తండ్రికి రాకపోవడంతో కుటుంబంలో చాలా ఇబ్బందులు తలెత్తాయి. అప్పుడు ఆ పాప తన తండ్రిని ఇలా అడిగింది. ప్రభుత్వం నుంచి రైతులకు పథకాల డబ్బులు రావాలంటే ఎవరు మంజూరు చేయాలి అని తొమ్మిదేళ్ల వయసులో ఆ పాప అడిగింది. ఆ పాప పేరే రోహిణి పి. భాజీభాకరే. ఆమె తండ్రి పడుతున్న కష్టాన్ని ఆమె ఆదర్శంగా తీసుకుని ఆమె ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలని పట్టుబట్టారు. పబ్లిక్ సర్వీస్ మీద ఫోకస్ చేశారు. తాను కలెక్టర్ అయితే పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రయత్నిస్తా అని ఒట్టు వేసుకున్నారు. అలా ఆమె తన విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాలలోనే పూర్తి చేశారు.ఎటువంటి కోచింగ్ తీసుకోకుండానే ఆమె సివిల్ సర్వీస్ ఎగ్జామ్ ని క్లియర్ చేశారు. తమిళనాడులోని సాలెం జిల్లాకు మొట్టమొదటి మహిళా కలెక్టర్ గా ఆమె నియమితులయ్యారు. 170 ఏళ్లలో ఏ ఒక్క మహిళ కూడా కలెక్టర్ అయ్యింది లేదు. కానీ ఒక రైతుబిడ్డ ఈ అరుదైన చరిత్ర సృష్టించారు. మధురైలోని జిల్లా రూరల్ డెవలప్మెంట్ ఏజెన్సీ లో అడిషనల్ కలెక్టర్ గా, ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పని చేశారు. అస్సలు సమయాన్ని వృధా చేసేవారు కాదు.. సమయం కుదిరినప్పుడల్లా విద్యార్థులకు 1వ తరగతి, రెండో తరగతి, మూడో తరగతి విద్యార్థులకు తమిళంలో, ఇంగ్లీష్ లో పాఠాలు చెప్పేవారు. మెటర్నిటీ లీవ్ తర్వాత ఈమె తిరునెల్వేలిలోని చేరన్మహాదేవి సబ్ కలెక్టర్ గా పోస్టింగ్ వేశారు. 2017లో ఆమె మళ్ళీ సేలం కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. 2022లో జిల్లా ఎలక్షన్ ఆఫీసర్ గా కూడా పని చేశారు. అలా ఒక రైతు కుటుంబంలో పుట్టిన ఆమె ఇప్పుడు సక్సెస్ ఫుల్ గా ప్రజా సేవ చేస్తూ ముందుకెళ్తున్నారు.

# ఒడిశా సీఎంగా మోహన్ చరణ్ మాఝీ ప్రమాణం: మోడీ, నవీన్ పట్నాయక్ హాజరు



భువనేశ్వర్: ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రెండున్నర దశాబ్దాలుగా ఒడిశాను ఏలిన బీజేడీ పాలనకు ముగింపు పలుకుతూ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది బీజేపీ.ఒడిశా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు మోహన్? చరణ్? మాఝీ. గవర్నర్ రఘుబర్ దాస్? బుధవారం ఆయన చేత ప్రమాణం చేయించారు. మోహన్?తో పాటు కనక్ వర్ధన్ సింగ్ దేవ్, ప్రవతి పరీదా ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.మరికొందరు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్?లోని జనతా మైదానంలో జరిగిన ప్రమాణస్వీకారానికి ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్? సహా పలు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, తదితరులు హాజరయ్యారు.మూడో గిరిజన సీఎంగా మాఝీ రికార్డుల్లోకెక్కారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన హేమానంద బిస్వాల్, గిరిధర్ గమాంగ్ మాత్రమే ఒడిశాకు గిరిజన ముఖ్యమంత్రులుగా పనిచేయగా, ఇప్పుడు మాఝీ మూడో గిరిజన ముఖ్యమంత్రిగా నిలిచారు.

**మోహన్ చరణ్ మాఝీ రాజకీయ ప్రస్థానం**

ఒడిశా ముఖ్యమంత్రిగా ఎన్నికైన మోహన్ చరణ్? మాఝీ ప్రముఖ గిరిజన నేత. ఆయన తండ్రి ఒక సెక్యూరిటీ గార్డుగానూ పనిచేసేవారు. ఆధ్యాత్మిక భావాలు గల మోహన చరణ్ మాఝీ విద్యార్థి దశ నుంచి ఆర్ఎస్ఎస్‌కు దగ్గరయ్యారు. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత సరస్వతీ విద్యామందిర్‌లో ఉపాధ్యాయునిగా పని చేశారు. ఆ తర్వాత న్యాయవాదిగా కొన్నిరోజులు పనిచేశారు.అనంతరం 1997 నుంచి 2000 వరకు మాఝీ సర్పంచిగా పనిచేశారు. బీజేపీ గిరిజన మోర్చాకు ప్రధాన కార్యదర్శిగా ఉండేవారు. న్యాయశాస్త్ర పట్టభద్రుడైన మాఝీ.. కేంఝర్ అసెంబ్లీ స్థానం నుంచి నాలుగుసార్లు 2000, 2009, 2019, మళ్లీ 2024లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2019 నుంచి 2024 వరకు శాసనసభలో బీజేపీ సభాపక్ష కార్యదర్శిగా, చీఫ్ విప్‌గా విధులు నిర్వహించారు.కాగా, ఇటీవల జరిగిన ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. రెండున్నర దశాబ్దాలపాటు రాష్ట్రాన్ని పాలించిన నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ ఘోర పరాజయం పాలైంది. మొత్తం 147 అసెంబ్లీ స్థానాలకు గానూ బీజేపీ 78 చోట్ల గెలిచింది.బిజు జనతా దళ్ 51, కాంగ్రెస్ 14, ఇతరులు 4 చోట్ల గెలుపొందారు. ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును చెప్పకుండానే ఎన్నికల్లో దిగిన బీజేపీ.. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను కైవసం చేసుకుంది. లోక్‌సభ స్థానాల్లో కూడా బీజేపీ అత్యధిక స్థానాలు దక్కించుకోవడం గమనార్హం. మొత్తం 21 లోక్‌సభ స్థానాలకుగాను 20చోట్ల కాషాయ పార్టీ విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ ఒక స్థానం దక్కించుకుంది. అయితే, బీజేడీకి ఒక్కస్థానం కూడా దక్కలేదు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# పని కోసం విదేశాలకు.. అగ్గిలో బుగ్గి అయిన వలస కూలీలు

భారత్ నుంచి విదేశాలకు పని కోసం ఎక్కువమంది వెళ్లే దేశాలలో అరబ్ దేశం కువైట్ కూడా ఒకటి. ఎక్కవగా నిర్మాణ రంగ పనుల కోసం మన దేశం నుంచి చాలామంది కువైట్ వెళుతుంటారు.మంచి సంపాద వస్తుంది,తమ కుటుంబాలు బాగుపడతాయ్ అనే ఆశతో సొంత ఊర్లను వదిలి జీవనోపాధి కోసం కువైట్ వెళ్లిన కొంతమంది భారతీయులు ఇప్పుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. కువైట్ లో బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగి పలువురు భారతీయులు సజీవదహనమ్యారు.దక్షిణ కువైట్‌లోని మంగాఫ్ పట్టణంలోని ఓ ఆరు అంతస్తుల బిల్డింగ్ లో బుధవారం ఉదయం 6 గంటల సమయంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బిల్డింగ్ లో కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, యూపీ, బిహార్ రాష్ట్రాలకు చెందిన కార్మికులు సహా మొత్తం 195 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. వీరంతా ఒకే కంపెనీలో పనిచేస్తున్నట్లు సమాచారం. మొదట కిచెన్ లో ప్రారంభమైన మంటలు క్షణాల్లోనే భవనమంతా వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో 35 మంది మంటల్లో కాలి సజీవదహనమవ్వగా.. మరో ఆరుగురు హాస్పిటల్ లో ట్రీట్మెంట్ పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

# ఏపీకి సూపర్ గుడ్ న్యూస్.. రూ.50 వేల కోట్ల ప్రాజెక్టు?



అమరావతి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి పెద్ద పెద్ద ప్రాజెక్టులు క్యూ కడుతున్నాయి. తాజాగా బీపీసీఎల్ ఆంధ్రాలో భారీ ప్రాజెక్టు స్టార్ చేయడానికి యోచిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.రూ.50 వేల కోట్ల వ్యయంతో రిఫైనరీ ఏర్పాటు కోసం భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం.ఈ రిఫైనరీ ఏర్పాటు కోసం బీపీసీఎల్ మూడు రాష్ట్రాలను పరిశీలిస్తుండగా.. అందులో ఏపీ కూడా ఉంది అని అంటున్నారు.ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. ఆ భారీ ప్రాజెక్టు ఏపీకి రావాలని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.ఏడాదికి 12 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న రిఫైనరీ నెలకొల్పాలని బీపీసీఎల్ భావిస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం 50 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అయితే ఈ రిఫైనరీ నెలకొల్పేందుకు మూడు రాష్ట్రాలను బీపీసీఎల్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో ఒకచోట ఈ రిఫైనరీని ప్రారంభించాలని బీపీసీఎల్ ఆలోచిస్తున్నట్లు తెలిసింది.పెరుగుతున్న ఇంధన డిమాండ్‌ను తీర్చడానికి భారతదేశానికి మరిన్ని రిఫైనరీలు అవసరం ఉంది. అందులో భాగంగా బీపీసీఎల్ తూర్పు తీరంలో లేదా పశ్చిమ తీరంలో మరొక రిఫైనరీని ప్లాన్ చేస్తోంది. చర్చలు ప్రాథమిక దశలో ఉన్నాయి" అని ఒక అధికారి చెప్పినట్లు ఎకనమిక్స్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. కొత్త రిఫైనరీ కోసం ఏపీ, యూపీ, గుజరాత్ రాష్ట్రాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం.మరోవైపు బీపీసీఎల్ ఛైర్మన్ కృష్ణ కుమార్ సైతం ఇటీవల ఇదే విషయంపై మాట్లాడారు. 2029 నాటికి బీపీసీఎల్ తన సామర్థ్యాన్ని 45 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుకునేందుకు ప్లాన్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం బీపీసీఎల్‌కు ముంబై, కోచి, మధ్యప్రదేశ్‌లోని బినాలో రిఫైనరీలు ఉన్నాయి. కొత్త రిఫైనరీ ఏర్పాటు కోసం తూర్పు తీర ప్రాంతం, పశ్చిమ తీరప్రాంతాలను బీపీసీఎల్ పరిశీలిస్తోంది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసే ఆలోచనలు సైతం చేస్తున్నట్లు సమాచారం. ఎకనమిక్స్ టైమ్స్ ప్రచురించిన ఈ కథనం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దీంతో ఏపీలో రూ.50 వేలకోట్ల పెట్టుబడి ఒకేసారి వస్తే.. స్థానికులకు భారీగా ఉద్యోగాలు లభిస్తా యని.. వేల మందికి పరోక్షంగా లబ్ధి కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి నూతన ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఈ భారీ ప్రాజెక్టును ఏ మేరకు ఏపీకి తీసుకువస్తారనేదీ చూడాలి మరి.

# తెలంగాణలో టీడీపీకి పునరుజ్జీవం.. చంద్రబాబు నెక్ట్స్ టార్గెట్



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు మళ్లీ గద్దెనెక్కారు. ఇప్పుడు ఆయన తెలంగాణలో టీడీపీ బలోపేతంపై ఫోకస్ పెట్టారనే టాక్ వినిపిస్తోంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో పోటీకి దూరంగా టీడీపీ ఉండిపోయింది. లోక్‌సభ పోల్స్‌లోనూ సైకిల్ పార్టీ పోటీ చేయలేదు. ఏపీలో గెలుపు జోష్‌తో ఉన్న టీడీపీ. తెలంగాణలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అదే జోష్‌తో పోటీ చేసేందుకు రెడీ అవుతోందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఏపీలో బీజేపీ, జనసేనలతో జత కట్టడం టీడీపీకి కలిసొచ్చింది. తెలంగాణలో అదే విధంగా ఆ రెండు పార్టీలతో కలిసి ముందుకు సాగాలనే వ్యూహంతో చంద్రబాబు ఉన్నారట.కాంగ్రెస్, బీజేపీ ధాటికి బీఆర్ఎస్ బలహీనపడిన ప్రస్తుత తరుణమే తెలంగాణలో టీడీపీ పునరుజ్జీవానికి కరెక్ట్ టైం అని ఆయన భావిస్తున్నారట. ప్రాంతీయవాద సెంటిమెంట్‌నే నమ్ముకున్న బీఆర్ఎస్‌కు కాలం చెల్లిందని.. డెవలప్మెంట్ రాజకీయాలకు తెలంగాణ ప్రజలు పట్టం కడుతున్నారు అనేందుకు తాజా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని టీడీపీ అధినాయకత్వం అనుకుంటోందట. కేంద్రంలో కింగ్ మేకర్‌గా మారిన టీడీపీ ఒకవేళ తెలంగాణలో యాక్టివ్ అయితే దానిలో చేరేందుకు బీఆర్ఎస్ సహా పలు పార్టీల కీలక నేతలు క్యూ కడతారనే అంచనాలు వెలువడుతున్నాయి. రానున్న రోజుల్లో ఆ దిశగా టీడీపీ హైకమాండ్ కసరత్తు చేసే అవకాశాలు లేకపోలేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.టీడీపీ గుర్తుకు, పేరుకు ఇప్పటికీ తెలంగాణలో క్షేత్రస్థాయిలో మంచి క్రెడిబిలిటీ ఉందని.. దీర్ఘకాలిక వ్యూహంతో దాన్ని వాడుకుంటే పార్టీకి ప్రయోజనం కలుగుతుందని విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ టీడీపీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. తొలుత ఆ పదవిని సరైన నేతతో భర్తీ చేయడంపై చంద్రబాబు ఫోకస్ చేసే అవకాశం ఉంది. దీనిపై సమగ్ర ప్రణాళికా వ్యూహంతో త్వరలోనే తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ కానున్నట్లు సమాచారం. టీటీడీపీలో చేరేందుకు ఆసక్తిగా ఉన్న బీఆర్ఎస్ కీలక నేతల అంశంపైనా చంద్రబాబు త్వరలోనే ఓ నిర్ణయం తీసుకోనున్నారు. తెలంగాణ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఓ ఇన్ ఛార్జిని కూడా చంద్రబాబు నియమిస్తారని తెలుస్తోంది.

# లక్ష్మీపార్వతి రాజీనామా



అమరావతి : నందమూరి తారకరామారావు సతీమణి లక్ష్మీపార్వతి రాజీనామా చేశారు. ఏపీలో ప్రభుత్వం మారిన విషయం తెలిసిందే. దీంతో ఆమె సంచలన నిర్ణయం తీసుకున్నారు.ఏపీ తెలుగు అకాడమి చైర్ పర్సన్‌గా పని చేస్తున్న ఆమె తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామా లేఖను ప్రభుత్వానికి పంపారు. కాగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు 24 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. దీంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ఈ మేరకు మంత్రులంతా బాధ్యతలు స్వీకరించి పాలన సాగించనున్నారు. అయితే గత ప్రభుత్వంలో నామినేటెట్ పదవులు దక్కించుకున్న నేతలు రాజీనామా చేస్తున్నారు. ఇప్పటికే పలువురు నాయకులు రాజీనామా చేశారు. తాజాగా లక్ష్మీపార్వతి రాజీనామా చేశారు. గత ప్రభుత్వంలో లక్ష్మీపార్వతిని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలుగు అకాడమీ చైర్మన్‌ను చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఆ పదవికి రాజీనామా చేశారు.

# కాంగోలో పడవ బోల్తా.. 86 మంది మృతి



న్యూఢిల్లీ : కాంగోలో ఓ పడవ బోల్తా పడిన ఘటనలో 86 మందికి పైగా ప్రయాణికులు చనిపోయారు. రాజధాని కిన్‌షాసాకు సమీపంలోని ఓ నదిలో పడవ బోల్తా పడిపోయినట్లు అధ్యక్షుడు ఫెలిక్స్ షిసెక్డి తెలిపారు.కాగా, ఈ ప్రమాద సమయంలో పడవలో సుమారు 270 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ఇంజిన్? ఫెయిల్యూర్? కావడం వల్లే పడవ మునిగినట్లు అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదంలో 179 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. మరో 86 మంది మరణించారు. ఇది దేశ చరిత్రలోనే అతి పెద్ద పడవ ప్రమాదమని ఆ దేశ అధ్యక్షుడు వెల్లడించారు.కాగా, దట్టమైన అటవులు, నదుల కారణంగా కాంగోలో రోడ్డు వ్యవస్థ సరిగ్గా లేదు. జనం పడవ ప్రయాణాలకే ఎక్కువగా మొగ్గు చూపుతారు. పడవ ప్రమాదాలు ఆ దేశంలో సర్వసాధారణం. ఫిబ్రవరిలోనూ నాటు పడవ మునిగి 24 మందికి పైగా చనిపోయారు. అలాగే, సోమాలియా, ఇథియోపియాలకు చెందిన వలసదారుల 260 మంది వలసదారులతో ఉత్తర సోమాలియా తీరం నుంచి బయలుదేరిన పడవ మంగళవారం యెమెన్ తీరంలో మునిగిపోవడంతో 49 మంది చనిపోయారు. మరో 140 మంది గల్లంతైపోయ్యారు. ఈ మేరకు ఐక్యరాజ్య సమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ ఈ విషయం మంగళవారం వెల్లడించింది.

# ఏపీలో ప్రైవేట్ వర్శిటీల కష్టాలు తీరుతాయా? ప్రభుత్వ కోటా నిబంధనలపై అసంతృప్తి..

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రభుత్వ ఆహ్వానంతో ఐదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు కొత్త ప్రభుత్వమైనా తమ సమస్యలపై దృష్టి సారించాలని కోరుతున్నాయి.రాజధాని నిర్మాణంలో భాగంగా అమరావతి భూసమీకరణ చేసిన ప్రాంతాల్లో ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్ని ఏర్పాటు చేయాల్సిందిగా ఏపీ ప్రభుత్వం ఆహ్వానించింది. దీంతో ఇతర రాష్ట్రాలకు చెందిన సంస్థలు అమరావతిలో క్యాంపస్‌లో ఏర్పాటు చేశాయి.రాజధాని నిర్మాణం ప్రారంభించిన రెండేళ్ళలోపే సొంత క్యాంపస్‌లను నిర్మించి తరగతులు ప్రారంభించాయి. దక్షిణాది రాష్ట్రాల్లో విద్యా ప్రమాణాల్లో ముందున్న వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎస్ఆర్ఎం, అమృత వంటి సంస్థలు ఇంజనీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేశాయి. అమరావతి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ప్రతిష్టాత్మక విద్యా సంస్థలకు కనీస ధరతో భూ కేటాయింపులు చేశారు.ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిలో సొంత క్యాంపస్‌లు ఏర్పాటుకు అయా విద్యా సంస్థలు కూడా ముందుకొచ్చి పెట్టుబడులు పెట్టాయి. లయోలాకు చెందిన ఎక్స్ఎల్ఆర్ఐ వంటి మరికొన్ని సంస్థలు మేనేజ్మెంట్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుని భూములు తీసుకున్నాయి. 2019లో ఎన్నికల్లో టీడీపీ ఓటమి పాలవడంతో ఈ విద్యా సంస్థలు గడ్డు పరిస్థితుల్ని ఎదుర్కోవాల్సి వచ్చింది.ప్రభుత్వ విధానాల్లో భాగంగా మూడు రాజధానుల ప్రతిపాదనలతో కొన్ని సంస్థలు భూ కేటాయింపులు రద్దు చేసుకున్నాయి. అప్పటికే తరగతులు ప్రారంభించిన సంస్థలు వెనక్కి వెళ్లలేక, కొనసాగలేక ఐదేళ్లుగా ఇబ్బందులు పడుతున్నాయి. దీనికి తోడు ప్రభుత్వం నుంచి రకరకాల ఆంక్షలు ఎదుర్కోవాల్సి వచ్చింది. టీడీపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునే సమయంలో ఒక్కో విద్యా సంస్థకు 200ఎకరాలను కేటాయిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. తొలి విడతలో ఒక్కో సంస్థకు 100ఎకరాలను కేటాయించారు. ప్రభుత్వం మారడంతో భూ కేటాయింపులు నిలిచిపోవడంతో పాటు వాటిపై కక్ష సాధింపులు చర్యలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి.ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు రోడ్లు, మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించాల్సి ఉండగా వైసీపీ ప్రభుత్వం వాటిని అమలు చేయలేదు. రోడ్లు పూర్తిగా ధ్వంసమై పోవడంతో విద్యార్థులు కాలేజీలకు వెళ్లలేని పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చింది. కాలేజీ బస్సుల రాకపోకల కోసం రోడ్లను నిర్మించాలని కోరితే వెక్కిరింతలు ఎదుర్కోవాల్సి వచ్చిందని అయా సంస్థలు గుర్తు చేసుకుంటున్నాయి.ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలను అయా వర్సిటీలే సొంతంగా నిర్వహించుకునేవి. ఈ క్రమంలో ప్రభుత్వం భూములు కేటాయించినందున ప్రతి కాలేజీలో 25శాతం సీట్లను తమకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని ప్రతి ప్రైవేట్ యూనివర్శిటీ, స్టేట్ యూనివర్శిటీల్లో ఉన్న సీట్లలో 25శాతం సీట్లను కన్వీనర్ కోటాలో భర్తీ చేయాలని నిర్ణయించింది. దీంతో ఈ కాలేజీల్లో చేరేందుకు మిగిలిన విద్యార్థులు ఆసక్తి చూపడం లేదనే ఆరోపణ ఉంది. ప్రభుత్వ కోటాలు అమలు చేస్తుండటంతో యూనివర్శిటీ స్టాండర్స్ పై సందేహాలు వ్యక్తం అవుతున్నాయని విశ్వవిద్యాలయ ప్రతినిధులు చెబుతున్నారు.కాలేజీలు నేరుగా అడ్మిషన్లు ఇచ్చే విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులకు, ప్రభుత్వం ద్వారా చేరే విద్యార్థులు చెల్లించే ఫీజుల్లో భారీ వ్యత్యాసం ఉండటంతో ఈ కాలేజీల్లో అడ్మిషన్లు పడిపోయాయని చెబుతున్నారు. విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ ద్వారా ప్రభుత్వం అనుమతించిన ఫీజుల్ని మాత్రమే వారికి చెల్లించడం, మిగిలిన వారు ఎక్కువ ఫీజులు చెల్లించాల్సి వస్తోందనే వాదనలతో కాలేజీలు సమస్యలు ఎదుర్కొంటున్నాయని చెబుతున్నాయి. దీనికి అమోదయోగ్యమైన పరిష్కారం కొత్త ప్రభుత్వం ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రైవేట్ యూనివర్శిటీల్లో ప్రభుత్వ కోటా సీట్లను ఖరారు చేసే విషయంలో కూడా బెదిరింపులు, ఒత్తిళ్లు ఎదుర్కోవాల్సి వచ్చిందనే ఆరోపణలు ఉన్నాయి. మొదట 50శాతం సీట్లను ప్రభుత్వ కోటాకు ఇవ్వాలని మొదలుపెట్టి చివరకు 25శాతానికి ఖరారు చేసే వరకు తాడేపల్లి కేంద్రంగా బేరసారాలు నడిచాయనే ఆరోపణలు ఉన్నాయి. చివరకు అడిగిన అయా సంస్థలు కప్పం కట్టి బయటపడినట్టు తెలుస్తోంది. అసెంబ్లీలో చట్టం చేయడం ద్వారా ఏర్పాటైన ప్రైవేట్ యూనివర్శిటీలన్నీ ఏపీలో కన్వీనర్ కోటాలో 25శాతం సీట్లను భర్తీ చేస్తున్నాయి.

# వైసీపీ టార్గెట్ గా చంద్రబాబు మరో కీలక నిర్ణయం..! ఇక చుక్కలే...



అమరావతి : ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయంతో ఇవాళ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు, డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు.అయితే ఎన్నికల ప్రచారంలో భాగంగా గత ఐదేళ్ల వైసీపీ పాలనపై ఇరువురు నేతలు నిప్పులు చెరిగారు. ముఖ్యంగా వైసీపీ పాలనలో జరిగిన విధ్వంసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అడిగారు. ప్రజలు కూడా దీనికి సానుకూలంగా స్పందించి వీరికి ఓటేశారు. దీంతో ఇప్పుడు చంద్రబాబు మరో అడుగు వేయబోతున్నారు.గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో జరిగిన విధ్వంసాలపై ఇక శ్వేతపత్రాలు విడుదల చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు శాఖల వారీగా శ్వేతపత్రాల విడుదల కోసం రిపోర్టులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రతీ శాఖలోనూ వైసీపీ పాలన వల్ల కలిగిన నష్టాన్ని అంకెలతో ఈ శ్వేతపత్రాలు ఉండబోతున్నాయి. వీటిని జనంలోకి తీసుకెళ్లి వాస్తవాలు వివరించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఆర్థిక వ్యవహారాలతో పాటు ఇసుక, మద్యం వంటి అంశాల్లో వైసీపీ ప్రభుత్వం తీవ్ర అక్రమాలకు పాల్పడిందని టీడీపీ, జనసేన ఎప్పటి నుంచో ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా భారీ ఎత్తున అప్పులు తీసుకురావడం, సర్పంచ్ లకు ఇవ్వాల్సిన ఆర్థిక సంఘం నిధుల్ని పథకాలకు మళ్లించేయడం, ముఖ్యమైన శాఖల్లో కేటాయింపులు తగ్గించేయడం వంటి చర్యల ద్వారా వైసీపీ సర్కార్ విధ్వంసానికి పాల్పడినట్లు కూటమి నేతలు భావిస్తున్నారు. దీంతో పాటు అమరావతికి కూడా వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని సైతం లెక్కలతో సహా శ్వేతపత్రాల్లో వివరించేందుకు సిద్ధమవుతున్నారు.

# ఎన్టీఆర్‌కు ఆహ్వానం అందలేదా.. అల్లు అర్జున్‌కు చేదు అనుభవమేనా...?



అమరావతి : ఏపీ సీఎంగా చంద్రబాబు మరోసారి ప్రమాణ స్వీకారం చేశారు. తెలుగు రాజకీయాల్లో నాలుగు సార్లు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి చంద్రబాబు రికార్డు సృష్టించారు.ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ పలువురు కేంద్ర మంత్రులు సినీ ప్రముఖులు హాజరయ్యారు. సినీ ఇండస్ట్రీ నుంచి మెగాస్టార్ చిరంజీవి, రజినీకాంత్ మొదలగు వారు హాజరైయ్యారు. ఇక పవన్ కల్యాణ్ మొదటిసారి ఎమ్మెల్యే కావడంతో పాటు మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో ఆయన కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. రామ్ చరణ్ సైతం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఇదిలా ఉంటే చంద్రబాబు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హరికృష్ణ కుమారులైన ఎన్టీఆర్ , కల్యాణ్ రామ్‌లు దూరంగా ఉన్నారు. ఈ కార్యక్రమానికి వీరికి ఆహ్వానం అందిందని ప్రచారం జరగ్గా.. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఎన్టీఆర్‌కు ఎటువంటి ఆహ్వానం అందలేదని తెలుస్తోంది. చంద్రబాబును అరెస్ట్ చేసిన సందర్భంలో ఎన్టీఆర్ నుంచి కనీస స్పందన కూడా లభించలేదు. దీంతో టీడీపీ అభిమానులు ఎన్టీఆర్‌పై అప్పట్లోనే తీవ్రం ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని కారణంగానే ఎన్టీఆర్ , కల్యాణ్ రామ్‌లను ఈ కార్యక్రమానికి దూరం పెట్టినట్టు తెలుస్తోంది.ఇక మెగా ఫ్యామిలీ నుంచి అల్లు అర్జున్‌కు సైతం ఆహ్వానం అందలేదట. ఎన్నికల సమయంలో అల్లు అర్జున్ వైసీపీ అభ్యర్థికి మద్దతుగా నిలిచారు. మెగా ఫ్యామిలీ అంతా కూడా పవన్ కల్యాణ్‌కు అండగా నిలిస్తే..ఒక్క అల్లు అర్జున్ మాత్రం వైసీపీ అభ్యర్థికి తన మద్దతు ప్రకటించారు. నంద్యాల వైసీపీ అభ్యర్థి, తన స్నేహితుడు శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డికి మద్దతు ప్రకటించడవే కాకుండా..అక్కడి వెళ్లి మరీ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ఘటనతో మెగా ఫ్యామిలీ వర్సెస్ అల్లు ఫ్యామిలీ అన్నట్టుగా మారిపోయింది పరిస్థితి. దీని కారణంగానే అల్లు అర్జున్‌కు ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందలేదని సమాచారం. మొత్తానికి ఇండస్ట్రీలో స్టార్ హీరోలైన వీరిద్దరికి ఏకకాలంలో ఏపీలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం షాకిచ్చిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# కోర్టుకు నవనీత్ రాణా గైర్హాజరు



అమరావతి : మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే నివాసం వెలుపల హనుమాన్ చాలీసా పఠించిన వివాదంపై 2022లో నమైదన కేసులో బుధవారం కోర్టులో హాజరుకావలసిన బిజెపి మాఈజ ఎంపి నవనీత్ రాణా అనారోగ్య కారణంపై గైర్హాజరయ్యారు.కాగా..ఆమె భర్త, అమ్రావతి ఎమ్మెల్యే రవి రాణా మాత్రం ఇదే కేసులో కోర్టు ఎదుట హాజరయ్యారు. అప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే అధికారిక నివాసం బాంద్రాలోని మాతోశ్రీ ఎదుట హనుమాన్ చాలీసా పఠిస్తామని నవనీత్ రాణా ప్రకటించారు. ఆమెను అరెస్టు చేసేందుకు ముంబైలోని ఖేర్ ప్రాతంలోని ఆమె నివాసం వద్దకు వెళ్లిన పోలీసు అధికారులతో ఆమె వాగ్వాదానికి దిగడమేకాక పోలీసులు తమ విధులను నిర్వర్తించకుండా అడ్డుపడినందుకు ఆమెపై ఐఇపిసిలోని 353 సెక్షన్ కింద కేసు నమోదైంది.ఈ కేసును కొట్టివేయాలంటూ ఆమె నవనీత్ రాణా దంపతులు దాఖలు చేసుకున్న డిశ్చార్జ్ పిటిషన్‌ను కోర్టు 2023 డిసెంబర్‌లో తిరిస్కరించింది. జనవరి నుంచి ఈ కేసు విచారణ పలు దఫాలు వాయిదా పడుతోంది. నిందితులు కోర్టుకు హాజరుకాకపోవడంతో విచారణ ప్రక్రియ ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది. గత విచారణ సందర్భంగా రాణా దంపతులు జూన్ 12న కచ్చితంగా హాజరు కావాలని ఎంపి, ఎమ్మెల్యే కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ఆర్ఎన్ రోకడే ఆదేశించారు. అయితే బుధవారం నవనీత్ రాణా గైర్హాజరు కాగా ఆమె భర్త రవి రాణా మాత్రం కోర్టు ఎదుట హాజరయ్యారు. కేసు తదుపరి విచారణను జులై 2వ తేదీకి న్యాయమూర్తి వాయిదా వేశారు.

# Hopes for income tax relief in budget grow among middle class as Modi 3.0 government gets down to brass tacks

Expectations of income tax relief in the forthcoming budget are growing among the middle class as the dust settles on the marathon Lok Sabha elections and the Modi 3.0 government gets down to brass tacks.This middle class has not seen significant tax revisions in recent years, fuelling hopes of a reprieve amid rising living costs.Finance minister Nirmala Sitharaman, who took charge on Wednesday, is already engaged in a series of high-priority meetings focused on the budget.Sitharaman on Wednesday assured top finance ministry officials the government remains committed to improving the "ease of living" for its citizens and pledged to continue the reforms initiated since 2014 to bolster macroeconomic stability and growth."India's growth story is commendable despite global challenges, and we maintain an optimistic economic outlook for the coming years," Sitharaman said.She emphasised that ministries must advance the National Democratic Alliance (NDA) government's development agenda with renewed vigour to achieve Prime Minister Narendra Modi's vision of a 'Viksit Bharat' (developed India).Analysts point out that while Goods and Services Tax (GST) collections have surged, inflation continues to squeeze household budgets, making it difficult for citizens to manage rising medical and educational expenses. The government has



not revised income tax slabs and rates since 2020-21.Tax analysts said the government will persist in pushing the new income tax regime. The new system is in default this year, requiring taxpayers to opt in if they prefer the old system.This is a reversal from the previous year, and it signals a potential phase-out of the old system by fiscal year 2025.Narayan Jain, a tax advocate, stressed the need for reduced tax burdens. "The exemption limit should increase to ?5 lakh, with revised tax slabs of 10 per cent for incomes from ?5 lakh to ?10 lakh, 20 per cent for ?10 lakh to ?20 lakh and 25 per cent for incomes above ?20 lakh. Additionally, the surcharge and cess should be eliminated for simplicity," Jain said.Simplifying the tax structure would facilitate compliance, Jain said, proposing significant revisions to the threshold for tax deduction and collection at source and a reduction of the tax collected at source (TCS) rate on foreign travel to 5 per cent.

# Kangana Ranaut says politician's life is as difficult as doctor's: It's harsh



Actor-turned-politician Kangana Ranaut was offered to join politics immediately after she made her Bollywood debut with 'Gangster' in 2006. Kangana, in a new interview, shared that her great-grandfather was an MLA and her father and her sister were also given the offer to join politics.The actor also mentioned how being an actor is easier than being a politician. She compared the life of a politician to that of a doctor.During The Himachali Podcast, Kangana shared, "This is not the first time I was approached to join politics. I have received several other offers in the past. After my debut film Gangster, I was offered a ticket."She added, "My great-grandfather was an MLA for at least three terms. So, when you belong to such a family, and taste some success, the local leaders approach you. It is very common. In fact, my father had also received an offer. My sister was offered to join politics after she survived an acid attack. So for us, it is not a big deal to get political offers. If I wasn't interested in this, I didn't have to go through so much trouble."

Kangana won the Mandi seat

in the Lok Sabha Elections 2024. She defeated her Congress rival Vikramaditya Singh, scion of Rampur state and the incumbent state public works minister, by a margin of 74,755 votes from the Mandi Lok Sabha constituency.As she assumes her role as a Member of Parliament, Kangana feels working as an actor is much easier. She said, "I am a person who goes with passion. Even in the film industry, I am an actor, writer, director, and producer. Here in my political career, if I have to engage myself with the people here, I will go ahead with it. There is no compulsion. However, I won't deny that the work in the film industry is comparatively easier than in politics.""The latter takes a lot of effort. This is a harsh life, just like doctors, where only troubled people come to see you. When you go to watch a film, you are very relaxed. But, politics is not like that," added Kangana.During the interaction, the 37-year-old maintained that she didn't join politics because of any bitterness after a part of her office in Bandra, Mumbai, was demolished by the BMC."Contrary to everyone's belief, my idea of doing anything new in life never stemmed from any bitterness, negativity drains me. Even when I said that Amitabh Bachchan if somebody gets immense respect, it is me, I still stand by that," Kangana explained. Kangana, in an earlier interview with Aaj Tak, had said that she would leave acting if she won the Mandi seat. Now, if her film 'Emergency' will be released in the theaters is yet to be known.

# Assam government to provide monthly stipend to girl students to end child marriage

The Assam government will provide a monthly stipend to girl students to end child marriage and increase their gross enrolment in higher education.The stipend will be offered under the Mukhya Mantri Nijut Moina scheme to female students pursuing higher studies - from Class XI to post-graduation-level - irrespective of their economic status. The scheme was approved by the state cabinet on Wednesday.Students enrolled in the first year of higher secondary, degree colleges and universities will be getting ?1,000 a month, ?12,500 and ?2,500 a month for 10 months from the next academic session. For the current session, they will get the stipend for only nine months. No stipend will be paid during summer breaks.From the second year onwards, the beneficiaries will not need to submit any application. A certificate from the head of the institution certifying a female student's continuity in the institution will suffice.After the cabinet meeting on Wednesday, Sarma said: "The Assam government has announced a unique scheme to fight against the early marriage of girl students and also to inspire them to continue their education up to the post-graduate level. Under this scheme, a girl student who joins in the higher secondary, first and second year, that is Class XI and Class XII, will get a monthly stipend of ?1,000 from the governm ent...""Through this scheme, we want to prevent child marriage in Assam, we want to take the responsibility of girls' education.... Basically, this amount will be received by the students on the 11th of every month. The burden on the parents will be reduced to a large extent and they will be able



to send their daughters in spite of economic hardship to college and university..."The scheme will also increase the gross enrolment ratio of girls in higher education and help them become self-dependent. "That is our aim," he said, adding that there will be an outflow of ?300 to 350 crore a year on the scheme and is expected to benefit 10 lakh female students in the next five years.

# Political space to anti-India forces in Canada is main issue: Top Indian diplomat

NEWDELHI: The main issue affecting India's relations with Canada is the "political space" offered by that country to anti-India forces that promote extremism and violence and this has been repeatedly conveyed to the Canadian side, foreign secretary Vinay Kwatra said on Wednesday. Kwatra's remarks came against the backdrop of fresh concerns in India over two recent rallies organised by pro-Khalistan elements in the Canadian cities of Vancouver and Brampton that featured floats depicting the 1984 assassination of former premier Indira Gandhi.Bilateral ties have been at an all-time low since Canadian Prime Minister Justin Trudeau alleged Indian agents were involved in the killing of Khalistani activist Hardeep Singh Nijjar in June last year. India dismissed the accusation as "absurd" and said the Canadian side has provided no evidence to back up the claim."I think the main issue with regard to Canada continues to be the political space that Canada provides to anti-India elements which advocate extremism and violence and we have repeatedly conveyed our deep concerns to them, and we expect them to take strong action," Kwatra told a media briefing.The foreign secretary was responding to a



question on Trudeau's recent remarks about a surge of right-wing forces in democracies around the world. Trudeau made the comments following the gains made by right-wing parties in elections to the European Union's Parliament, though he didn't specifically name any country. Referring to India's just concluded general election, Kwatra added: "I really don't want to say anything on what somebody else thinks how democracy should function but our democracy was in full display with enormous evidence to be seen.He described the Indian election as the largest democratic exercise in the history of humankind, which was joined by 640 million voters. The "vibrancy of India's democracy was truly recognised and appreciated across the world", he said.On Tuesday, Trudeau said, "We have seen around the world a rise of populist, right-wing forces in just about every democracy...It is of concern to see political parties choosing to instrumentalise anger, fear, division, anxiety."The Canadian PM said his approach had been "to respond to it, to understand it and to look to solve it...I continue to be convinced that Canadians are thoughtful about the challenges we're facing and ready to see them solved rather than just allow themselves to have their anger amplified without any solutions offered".Canada's high commissioner Cameron MacKay and two Canadian ministers - public safety minister Dominic LeBlanc and Anita Anand, president of the Treasury Board - have denounced the floats depicting the assassination of Indira Gandhi.MacKay conveyed Canada's position in a post on X that said: "Canada's position is clear: The promotion of violence is never acceptable in Canada."The external affairs ministry has not yet reacted to these latest protests featuring such provocative floats, though Indian high commissioner Sanjay Verma recently urged the Canadian government to take "exemplary action" against such public displays of violence and hatred.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

## Chiranjeevi Gets Emotional After PM Narendra Modi Hugs Pawan Kalyan in Swearing-In Ceremony

During the swearing-in ceremony where TDP leader Chandrababu Naidu and Pawan Kalyan took their oaths as Chief Minister and State Minister respectively, an endearing moment stole the spotlight.As PM Narendra Modi was preparing to leave, Pawan Kalyan asked if he could meet his brother Chiranjeevi, who was attending as a state guest and seated in the VIP gallery. PM Modi quickly agreed and went over to where Chiranjeevi and Rajinikanth were seated. Pawan introduced his brother to the Prime Minister. The three exchanged pleasantries and posed for a memorable photograph. Fans of Pawan Kalyan described the moment as both historic and emotional, flooding social media with photos and videos of the encounter.Netizens praised the strong bond between Pawan and Chiranjeevi, highlighting the love and affection the brothers share. Many commented that the sibling bond between Pawan and Chiranjeevi was a touching highlight of the event. One of the users wrote, "MEGASTAR #Chiranjeevi garu about @PawanKalyan garu , Feeling proud and Happy for Deputy CM #PawanKalyan Hardwork Never fails ?". Another wrote, ""Superstar Rajinikanth and his wife also attended the swearing-in ceremony of the newly elected government in Andhra Pradesh. The veteran actor shares a close friendship with the family members of Telugu superstar Chiranjeevi.Pawan Kalyan secured a spectacular victory in the concluded Lok Sabha Elections 2024 in alliance with the TDP and the BJP. The members of the ruling NDA alliance came together for the event to show their strength.

## Maharashtra: BJP Likely to Break Off Alliance with Ajit Pawar's NCP amid RSS Criticism



The Rashtriya Swayamsewak Sangh, or the RSS had targeted Ajit Pawar's NCP as its mouthpiece organiser and stated that their inclusion in the BJP-Shinde Sena government was an ill-advised move.RSS chief Mohan Bhagwat had recently addressed the lack of political decorum during the Lok Sabha elections. The Organiser article further talked about Maharashtra's case of 'unnecessary politicking and avoidable manipulations", questioning the rationale behind adding NCP Ajit Pawar faction when the Mahayuti had a comfortable majority. Sources say that these criticisms are likely to impact BJP's decision-making for assembly elections and there is a possibility of Mahayuti parting ways with Ajit Pawar.The RSS-BJP workers were critical of Pawar owing to his association with Maharashtra Co-operative Bank and irrigation scams. The Organiser article also mentions how "BJP workers were hurt because they had fought against the Congress ideology for years and were persecuted. In a single stroke, the BJP reduced its brand value. After years of struggle to become numero uno in Maharashtra, it became just another political party without any difference".During the Lok Sabha elections, it was observed that BJP workers were not enthusiastic about campaigning for Ajit Pawar's candidates. BJP's won 9 seats in this Lok Sabha elections, compared to 23 seats in 2019. The Ajit Pawar faction was quick to respond to the Organiser article stating that it does not represent official position of the RSS.On the other hand, it is speculated that the higher-ups at BJP are making moves to cut ties with Ajit Pawar. However, the party finds itself in a precarious situation as dropping Pawar would reinforce BJP's 'use-and-throw' policy and affect public opinion whereas keeping Pawar in the Mahayuti is not likely to be advantageous for them and the factional politics already showed its impact in Lok Sabha elections.

# Farmers Protest Against Shivraj Singh Chouhan's Appointment As Agriculture Minister



The Samyukt Kisan Morcha (SKM) on Wednesday protested against the NDA government's decision to allocate the Ministry of Agriculture and Farmers Welfare to Shivraj Singh Chouhan and held him responsible for the killing of six farmers in Madhya Pradesh's Mandsaur in June 2017. In a statement issued on Wednesday, the SKM said the farmers were "murdered" while participating in the massive struggle for MSP at the C2 plus 50 per cent formula given by the Swaminathan Commission, comprehensive loan waiver and against the growing trend of farmers' suicide.The SKM also announced that a meeting of its general body will be held in Delhi on July 10 which will be attended by the leaders of the constituent farmer organisations from all over India."The decision symbolizes arrogance and insensitivity exhibited by the former regimes of 2014 and 2019 with an absolute majority to the BJP. It has aroused wrath among the farmers and the rural people across the country," the SKM said.Six farmers were killed in June 2017 in Madhya Pradesh's Mandsaur after a group of farmers was fired at by the policemen and the Central Reserve Police Force (CRPF) jawans. The SKM, which led the protests against the now scrapped farm laws, said the NDA government did not take any decision to address the acute agrarian crisis and the farmers' suicide in the first Cabinet meeting or on the long pending demands on MSP, among other things."The hype being created in the name of releasing Rs 20,000 crore of arrear in the PM Kisan Samman Nidhi, which is an existing scheme with grossly inadequate sum of average Rs 500 per month per farmers' household will not satisfy farmers since it camouflage the unwillingness of the state to provide remunerative MSP and the policies of corporate takeover of agricultural sector," the SKM said."There is no illusion among the farmers of a change in the corporate policies on agriculture. Farmers have to prepare for another stint of vibrant and massive struggles by joining hands with workers, small traders and petty producers and extending across India," they said, adding the SKM is determined to build greater unity of the people and put pressure on the NDA government to replace its "corporate driven policies" with farmer and worker centric policies for the development of people.The SKM said their further course of action will be decided at the July 10 meeting. Commenting on the incident of actor and BJP MP Kangana Ranaut being slapped by a CISF personnel, they said, "SKM while not justifying slapping of Kangana Ranaut MP by a women security personal flays her arrogant and malicious utterances against the historic farmers' struggle."A delegation of the SKM will also visit the families of Lakhimpur Kheri martyrs on June 13 and will ensure continuation of legal assistance to the farmers, who were wrongly implicated in the case by the BJP led state government after the incident.

# Odisha's new BJP govt opens all 4 gates of Puri's Jagannath temple: Why were they closed?



Just hours after assuming office, Odisha Chief Minister Mohan Charan Manjhi got into work mode on Thursday and his first order of business was to open all four gates of Puri's Jagannath Temple for devotees.The doors of the temple opened in the hours of Wednesday with Manjhi, some of his cabinet ministers as well as the BJP MP from Puri, Sambit Patra, present to witness the event."We had proposed to open all the four gates of Jagannath Temple in yesterday's cabinet meeting. The proposal was passed and today at 6:30 am, I along with my MLAs and Puri MP (Sambit Patra) attended the 'Mangala aarti'," Manjhi said after the gates were opened.By opening all gates of the temple for devotees the ruling Bharatiya Janata Party has fulfilled its poll promise. The party won 78 out of 147 assembly seats in the state, putting an end to Biju Janata Dal's 24-year-long rule.

**Why were the temple doors closed?**

The doors of Jagannath Temple were closed for devotees for the first time in view of the COVID-19 pandemic in 2020.The four doors of the temple are Simhadwara (Lion Gate), Ashwadwara (Horse Gate), Vyaghrad wara (Tiger Gate), and Hastidwara (Elephant Gate).However, only one door was opened to the public in December 2020. While everything else got back to normal four years later, the three doors of the temple continued to remain shut.Another reason why the doors were kept closed was to facilitate the various beautification schemes inside the temple under the Heritage Corridor Plan.

**Other schemes announced by state govt**

The Mohan Charan Manjhi government has also announced a slew of projects to keep the 12th-century shrine's development afloat."During the elections, we had said that we would reopen all 4 gates... All four gates of the temple are going to be opened today. All members of the Council Ministers are present here. The CM is also present... A corpus fund worth Rs. 500 crores has also been announced for development projects... We took the oath yesterday and we are opening the gates today," Odisha minister Suryabanshi Suraj said.Apart from this, the government will also set a minimum support price (MSP) for paddy at Rs 3,100 per quintal. The scheme will be implemented within the first 100 days of governance.Meanwhile, women will receive Rs 50,000 cash vouchers under the Subhadra Yojana.

# Kathua Terror Attack: Karma Hits Hard As Terrorists Die Without Water



In Jammu and Kashmir's ongoing security operations, Before theencounterof the two terrorist involved in terror attacks, the terrorists were seen in the Saida Sukhal village of Hiranagar, going door-to-door asking for water.Alert villagers, suspecting foul play, shut their doors and raised alarms, prompting the terrorists to open fire randomly in the air and at a passing villager. This chaotic situation led to a rapid response from security forces.Anand Jain, Additional Director General of Police for the Jammu zone, who is supervising the anti-terror operations, shared details of the incident. “The terrorists panicked and fired randomly when villagers grew suspicious and raised a hue and cry. One terrorist was killed overnight while trying to throw a grenade at the police, and the second terrorist was eliminated this morning,” he said.During the encounter, a paramilitary soldier was killed in action. Additionally, Omkar Nath, a civilian injured in the firing, and his wife were evacuated to the hospital. Officials have denied reports of additional casualties.Meanwhile, another encounter took place in Doda, where terrorists attacked an army base in the Chattargala area late last night. Five soldiers and a special police officer (SPO) were injured during the attack. Security forces have cordoned off the area and are engaged in an ongoing operation to neutralize the terrorists.These incidents follow closely on the heels of a recent terrorist attack in Reasi, where a bus carrying pilgrims was attacked, resulting in nine deaths and 33 injuries. The attack was reportedly orchestrated by Lashkar-e-Taiba commander Abu Hamza.The swift response and successful operations by security forces underscore their commitment to combating terrorism and maintaining peace in Jammu and Kashmir.

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# విశ్వం.. అల్ట్రా స్టైలిష్ మోడ్‌లో గోపీచంద్

టాలీవుడ్ మ్యాచ్ స్టార్ గోపీచంద్.. ఫలితంతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ దూసుకుపోతున్న విషయం తెలిసిందే. కెరీర్ స్టార్టింగ్ లో విలన్ రోల్స్ లో కనిపించిన గోపీచంద్.. ఆ తర్వాత హీరోగా మారిపోయారు. యాక్షన్ హీరోగా మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. అయితే కొన్ని నెలలుగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ.. సాలిడ్ హిట్ ను మాత్రం అందుకోలేక పోతున్నారు ఈ టాల్ హీరో. ఇటీవల భీమా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు గోపీచంద్. భారీ అంచనాల మధ్య రిలీజైన ఆ చిత్రం నిరాశపరిచింది. దీంతో ఇప్పుడు తన నెక్స్ట్ మూవీ విశ్వంపై అంచనాలన్నీ పెట్టుకున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో శరవేగంగా జరుగుతోంది. కొన్ని రోజుల క్రితం ఈద్ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్ స్ట్రైక్ లో గోపీచంద్ లైట్ గడ్డంతో, డార్క్ కళ్లద్దాలతో యమా స్టైలిష్ గా కనిపించారు. ఇప్పుడు విశ్వం మూవీ నుంచి గోపీచంద్ నయా లుక్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నేడు గోపీచంద్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన స్పెషల్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. బర్త్ డే విషెస్ తెలుపుతూ విడుదల చేసిన పోస్టర్ లో గోపీచంద్ వేరే లెవల్ లో ఉన్నారు. క్యాప్, స్పెక్ట్స్ పెట్టుకుని.. స్పోర్ట్స్ బైక్ డ్రైవ్ చేస్తూ స్టైలిష్ గా కనిపిస్తూ అలరిస్తున్నారు. దీంతో ఈ మూవీతో గోపీచంద్ కమ్ బ్యాక్ ఇవ్వడం పక్కాగా తెలుస్తోంది. అయితే దర్శకుడు శ్రీను వైట్ల... తన సినిమాల్లో హీరోలను కొత్తగా చూపిస్తారన్న విషయం తెలిసిందే.

# మెకానిక్ రాకీ.. విశ్వక్ ఇచ్చి పడేశాడుగా!



టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఈ ఏడాదిలో అప్పుడే రెండు చిత్రాలతో అలరించారు. మార్చిలో గామితో వచ్చిన విశ్వక్.. ఇటీవల గ్యాంగ్స్ ఆఫ్ గోదావరితో పలకరించారు. ఎవరూ చేయడానికి డేర్ చేయని అఘోర పాత్రలో గామిలో నటించి సినీ ప్రియులతో పాటు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకున్నారు. మంచి హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. రీసెంట్ గా గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో లంకల రత్నగా మెప్పించారు. ఇప్పుడు తన అప్ కమింగ్ మూవీలపై దృష్టి పెట్టారు విశ్వక్ సేన్. ప్రస్తుతం మెకానిక్ రాకీ సినిమా షూటింగ్ లో పాల్గొంటున్నారు. ఈ చిత్రంతో రవితేజ ముళ్ళపూడి దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఎస్ ఆర్ టీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రామ్ తల్లూరి నిర్మిస్తున్న ఈ సినిమాకు జోక్స్ బిజోయ్ మ్యూజిక్ తో పాటు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ప్రస్తుతం తన ఫోకస్ అంతా విశ్వక్.. ఈ మూవీపైనే పెట్టడంతో షూటింగ్ శరవేగంగా జరుగుతున్నట్లు టాక్. అయితే మెకానిక్ రాకీ మూవీ థియేట్రికల్ రైట్స్ డీల్ ఫిక్స్ అయినట్లు వార్తలు వచ్చాయి. ఏషియన్ సంస్థ.. ఈ మూవీ హక్కులను సొంతం చేసుకున్నట్లు టాక్ వినిపించింది. తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, తమిళనాడు కలిపి రూ. 8 కోట్లకు నాన్ రిటర్న్ బుల్ అడ్వాన్స్ తో సురేష్ కొనుగోలు చేసినట్లు వార్తలు వైరల్ అయ్యాయి. దీంతో ఈ విషయంపై హీరో విశ్వక్ సేన్ సోషల్ మీడియాలో స్పందించారు. తనదైన శైలిలో రైట్స్ ఫిక్స్ అయినట్లు పెట్టిన పోస్ట్ కు కౌంటర్ ఇచ్చారు. "డాంకీ ఎగ్ ఏం కాదు. విత్ జీఎస్టీ అంట (నవ్వుతూ) టీ షాప్ ముచ్చట్లు తీసుకొచ్చి ట్విట్టర్ లో పెట్టొద్దు ప్రియాజీ (పోస్ట్ పెట్టిన వ్యక్తి పేరు) మెకానిక్ రాకీ రైట్స్ ను మేము ఇంకా అమ్మలేదు. ముందు వాస్తవాలను సరిగ్గా తెలుసుకోండి. ఇది మేకర్స్ కెరీర్" అంటూ విశ్వక్ సేన్ ట్వీట్ చేశారు. ప్రస్తుతం విశ్వక్ ట్వీట్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. అన్న ఇచ్చి పడేశాడుగా అని మాస్ కా దాస్ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. ఇక మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన పోస్టర్లతో మూవీపై మంచి బజ్ క్రియేట్ అయింది. విశ్వక్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ లో విశ్వక్ క్రేజీ గా కనిపించారు. చేతిలో రెంచ్, సిగరెట్ కాలుస్తూ ఆకట్టుకున్నారు. ఈ సినిమాలో విశ్వక్ తనలోని ఫన్ యాంగిల్ తో వినోదాన్ని పంచనున్నారని టాక్ నడుస్తోంది. త్వరలోనే ఈ మూవీ నుంచి స్పెషల్ అప్డేట్ రానుందని వినికిడి. మరి ఈ మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో చూడాలి.

# మళ్ళీ బాలయ్యతో పోటీకి దిగుతున్న మాస్ హీరో



నందమూరి నటసింహం బాలకృష్ణ ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇంకా టైటిల్ పెట్టని ఈ మూవీ షూటింగ్ నడుస్తోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోన్న ఈ మూవీ బాలయ్య స్టైల్ యాక్షన్ కథాంశంతోనే ఉండబోతోందంట. ఈ ఏడాదిలోనే ఎన్.బి.కె 109 మూవీ రిలీజ్ కాబోతోంది. ఇంకా సెప్టెంబర్ 27న గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే ప్రయత్నం దర్శకుడు బాబీ చేస్తున్నారు. ఇదిలా ఉంటే మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం హరీష్ శంకర్ దర్శకత్వంలో మిస్టర్ బచ్చన్ మూవీ చేస్తున్నారు. బాలీవుడ్ రైడ్ మూవీకి రీమేక్ గా ఈ సినిమా ఉండబోతోందని తెలుస్తోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్ తో మిస్టర్ బచ్చన్ సినిమాని నిర్మిస్తోంది. మాస్ మహారాజ్ రవితేజ, హరీష్ శంకర్ కాంబినేషన్ లో వచ్చిన మిరపకాయ్ సూపర్ హిట్ అయ్యింది. మళ్ళీ చాలా కాలం తర్వాత వీరిద్దరు కలిసి మిస్టర్ బచ్చన్ చేస్తున్నారు. ఎప్పటి నుంచి హరీష్, రవితేజతో సినిమా చేయాలని అనుకుంటున్న అవకాశం దొరకలేదు. అయితే హరీష్ పవన్ కళ్యాణ్ తో చేస్తోన్న ఉస్తాద్ భగత్ సింగ్ వాయిదా పడటంతో మిస్టర్ బచ్చన్ చేయడానికి టైం దొరికింది. ఇక బాలయ్య, రవితేజ చాలా సార్లు బాక్సాఫీస్ దగ్గర పోటీ పడ్డారు. కొన్ని సార్లు ఇద్దరు సమానంగా సక్సెస్ అందుకుంటే మరికొన్ని సార్లు ఒకరిపై మరొకరు డామినేషన్ చూపించారు. గత ఏడాది బాలయ్య భగవంత్ కేసరితో వస్తే రవితేజ టైగర్ నాగేశ్వరరావు చిత్రంతో ఒకేసారి ప్రేక్షకుల ముందుకి వచ్చారు. అయితే ఈ పోటీలోక్ బాలయ్య విన్ అయ్యారు. భగవంత్ కేసరి మూవీ సూపర్ హిట్ అయ్యింది. మరోసారి ఎన్.బి.కె 109, మిస్టర్ బచ్చన్ సినిమాలతో బాలయ్య రవితేజ బాక్సాఫీస్ దగ్గర పోటీ పడుతున్నారు. సెప్టెంబర్ 27న ఈ రెండు సినిమాలు రిలీజ్ అవుతాయని తెలుస్తోంది. మరి ఈ సారి పోటీలో ఎవరు విన్ అవుతారనే ఆసక్తి పబ్లిక్ లో ఉంది. ఇద్దరు కూడా వారి వారి సినిమాల విషయంలో సక్సెస్, ఫెయిల్యూర్ అనే లెక్కలు అస్సలు పట్టించుకోరు. అలాగే ఒక్కసారి కథ ఒకే చెబితే హై ఎనర్జిటింగ్ పెర్ఫార్మెన్స్ తో ప్రేక్షకుల తమదైన శైలిలో ఆకట్టుకుంటారు. ఈ సారి కూడా కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్ లతోనే ఈ ఇద్దరు హీరోలు థియేటర్స్ లోకి రాబోతున్నారు. మరి వీరిద్దరూ చేస్తున్న సినిమాలలో ఏది సక్సెస్ అందుకుంటుందనేది చూడాలి.

# లెదర్ దుస్తుల్లో మీనాక్షి మురిపం!



సైలెంట్ గా వచ్చి వైలెంట్ గా మారిన బ్యూటీ మీనాక్షి చౌదరి. అమ్మడు టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చినప్పుడు ఎలాంటి అంచనాలు లేవు. కానీ సైలెంట్ గా సంచలనాలు మాత్రం నమోదు చేసింది. చిన్న సినిమాతో ఎంట్రీ ఇచ్చిన బ్యూట్ టాప్ లీగ్ కి అతి చేరువలో ఉంది. ప్రస్తుతం అమ్మడు ఎంత బిజీగా ఉందన్నది చెప్పాల్సిన పనిలేదు. తెలుగు, తమిళ్ రెండు లాంగ్వేజ్ ల్ని కుమ్మేస్తుంది. లైన్ లో ఉన్న ప్రాజెక్ట్ లన్నీ విజయం సాధిస్తే టాప్ లీగ్ లో బెర్త్ ఖాయమే. ఇప్పటికే అనుష్క, సమంత లాంటి వాళ్లు కూడా టాప్ లీగ్ నుంచి ఎగ్జిట్ అవ్వడంతో! ఆ వరుస ఖాళీగానే ఉంది. అందుకు తగ్గట్టే మీనాక్షి ఎంపికలు కనిపిస్తున్నాయి. అలాగే నెట్టింట యాక్టివిటీ గురించి చెప్పాల్సి న పనిలేదు. ఇన్ స్టా ద్వారా రెగ్యులర్ గా అభిమానులకు టచ్ లోనే ఉంటుంది. కొత్త కొత్త ఫోటో షూట్లతో కాక పుట్టించే ప్రయత్నాల్లో వేగం పెంచుతుంది. హర్యానా బ్యూటీ నుంచి వెడెక్కించిన ఫోటో షూట్లు ఎన్నో వైరల్ అయ్యాయి. తాజాగా అందుకు భిన్నంగా ఈసారి కొత్తగా ట్రై చేసింది. బ్లాక్ లెదర్ దుస్తుల్లో మురిపించే ప్రయత్నం చేసింది. టాప్ టూ బాటమ్ బ్లాక్ అండ్ బ్లాక్ లో మీనాక్షి మురిపం మామూలుగా లేదు. లెదర్ కోట్..లెదర్ షూస్ ధరించి జిప్పుల మధ్యలో అందాలన్నింటినీ బంధీని చేసేసింది. సొగసైన చూపుతో ఆకర్షించింది. ఇక అమ్మడు హెయిర్ స్టైల్ సైతం లెదర్ దుస్తులకు మ్యాచింగ్ గానే మలిచింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. మీనాక్షి అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు గుప్పిస్తున్నారు. రోటీన్ కి భిన్నమైన లుక్ ఇంట్రెస్టింగ్ అంటూ ఓ అభిమాని పోస్ట్ పెట్టాడు. మీనాక్షి బ్యూటీకైతే ప్రపోజల్స్ వరద పారుతుంది. ఎవరి స్టైల్లో వారు ప్రపోజ్ చేస్తున్నారు.

# పుష్ప 2.. తొందరగా ఏదో ఒకటి తేల్చండి బాబు




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పుష్ప 2 మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. భారీ బడ్జెట్ తో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. పుష్ప హిట్ కావడంతో ఈ సీక్వెల్ పైన భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. మోస్ట్ అవైటెడ్ సినిమాగా పుష్ప 2 బాక్సాఫీస్ దగ్గర హైప్ క్రియేట్ చేసుకొని ఉంది. ఇదిలా ఉంటే ఈ సినిమాని ఆగష్టు 15న రిలీజ్ చేస్తామని చిత్ర యూనిట్ ఇప్పటికే కన్ఫర్మ్ చేసింది. మూవీ నుంచి రెండు సాంగ్స్ కూడా రిలీజ్ చేశారు. ఈ సాంగ్స్ కి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. సోషల్ మీడియాలో షార్ట్ వీడియోలుగా పుష్ప 2 సాంగ్స్ వైరల్ అవుతున్నాయి. మూవీ షూటింగ్ ఫైనల్ స్టేజ్ కి వచ్చిందనే మాట వినిపిస్తోంది. అయితే సుకుమార్ అవుట్ పుట్ విషయంలో అస్సలు కాంప్రమైజ్ కాడు. రిలీజ్ లేట్ అయిన కూడా తాను అనుకున్న విధంగా వచ్చే వరకు మూవీపైన వర్క్ చేస్తూనే ఉంటాడు. తాజాగా చియాన్ విక్రమ్ పాన్ ఇండియా మూవీ తంగలాన్ ఆగష్టు 15న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే హిందీలో అక్షయ్ కుమార్ మూవీ కూడా అదే డేట్ కి థియేటర్స్ లోకి రాబోతుందంట. పుష్ప 2 రిలీజ్ అవుతుందని ఆగష్టు 15 నుంచి చాలా సినిమాలు వెనక్కి వెళ్లిపోయాయి. అయితే ఇప్పుడు కారణాలు తెలియదు కానీ పుష్ప 2 రిలీజ్ వాయిదా పడిందనే ప్రచారం తెరపైకి వచ్చింది. తమిళ్, హిందీ సినిమాలలో రెండు సినిమాలు ఆగష్టు 15 రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకోవడంతో పుష్ప 2 వాయిదా పడిందనే టాక్ విస్తృతంగా నడుస్తోంది. డిస్ట్రిబ్యూటర్స్ కూడా పుష్ప 2 రిలీజ్ వాయిదా పడబోతోందని చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సోషల్ మీడియాలో తమ అసహనం వ్యక్తం చేస్తున్నారు. రెండు సంవత్సరాలుగా మూవీ షూటింగ్ జరుగుతుంది. బాగా ఆలస్యంగా చిత్రీకరణ నడుస్తోంది. దీనికి తోడు అనుకున్న రిలీజ్ డేట్ కూడా ఇప్పుడు వాయిదా ప్రచారం జరుగుతూ ఉండటంతో నిర్మాణ సంస్థ క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ కూడా రిలీజ్ డేట్ పై రెండు రోజుల్లో స్పష్టత ఇచ్చే అవకాశం ఉందంట. ఆగష్టు 15న అనుకున్న రిలీజ్ వాయిదా పడితే డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకి తీసుకురావాలని అనుకుంటున్నారంట. అయితే ఆ టైమ్ లో కూడా పోటీ ఉండకుండా ఉండదు. ఆగష్టు 15 మిస్సయితే మాత్రం మిగతా సినిమాలతో రిస్క్ చేసి పోటీకి దిగాల్సిందే. మరి పుష్ప 2 టీమ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# మావాడు ఆడాలి.. టీమ్ఇండియా గెలవాలి : నేత్రావల్కర్ కుటుంబం ఆసక్తికర వ్యాఖ్యలు

అది పేరుకే అమెరికా జట్టు.. ఆ టీమ్‌లో ఎక్కువగా ఆడేది భారత సంతతి ఆటగాళ్లే. మినీ టీమ్ఇండియాగా మారిన ఆ జట్టుతో నేడు రోహిత్ సేన తలపడుతోంది. ఈ నేపథ్యంలో పాక్‌పై అద్భుత బౌలింగ్‌తో 'సూపర్ ఓవర్' విక్టరీని యూఎస్ఏకు అందించిన ముంబయి కుర్రాడు సౌరభ్ నేత్రావల్కర్‌పైనే అందరి దృష్టి నెలకొంది. రోహిత్ సేనపై ఎలాంటి ప్రదర్శన చేస్తాడా అని అందరూ ఎదురుచూస్తున్నారు .మరోవైపు నేత్రావల్కర్ ప్రదర్శనపై అతడి కుటుంబం సంతోషం వ్యక్తంచేస్తోంది. అతడి ఆటతీరును మెచ్చుకుంటూ ఎన్నో ఫోన్‌కాల్స్ వస్తున్నట్లు తెలిపింది. మీడియా కూడా తమను సంప్రదిస్తున్నట్లు చెప్పింది. నేడు భారత్‌తో అమెరికా తలపడుతున్న నేపథ్యంలో ఏ జట్టుకు మద్దతివ్వాలన్న విషయంపై ఆ కుటుంబం సందిగ్ధంలో పడింది. దీనిపై అతడి సోదరి నిధి మాట్లాడుతూ.. నేత్రావల్కర్ గొప్పగా ఆడాలని.. టీమ్ఇండియా గెలవాలని కోరుకున్నారు. ''మేం భారత జట్టునే సపోర్ట్ చేస్తాం. ఈ ప్రపంచకప్‌ను టీమ్ఇండియా గెలవాలని కోరుకుంటున్నాం.

# అందుకే ఆ అయిదు పరుగులు




న్యూయార్క్: టీ20 ప్రపంచ కప్‌లో భారత్ వరుసగా మూడు విజయాలు సాధించి 'సూపర్ - 8'కి చేరుకుంది. యూఎస్ఏతో జరిగిన మ్యాచ్‌లో 111 పరుగుల టార్గెట్‌ను టీమ్ఇండియా మూడు వికెట్లను కోల్పోయి ఛేదించింది. అయితే, భారత్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో 30 బంతుల్లో 35 పరుగులు కావాల్సి రావడంతో కాస్త ఉత్కంఠ రేగింది. కానీ 16వ ఓవర్ ఆరంభానికి ముందు ఒక్కసారి సమీకరణం 30 బంతుల్లో 30 పరుగులుగా మారింది. భారత లక్ష్యంలో అయిదు పరుగులు కరిగిపోయాయి. దీనికో కారణం ఉంది. ఐసీసీ కొత్త నిబంధనల ప్రకారం ఓవర్ ఓవర్‌కు మధ్య నిమిషం మాత్రమే విరామం ఉంటుంది. ఒక ఓవర్ ముగిశాక మరో ఓవర్ వేసేందుకు బౌలర్ 60 సెకన్ల లోపే సిద్ధమవ్వాలి. ఇన్నిం గ్స్‌లో బౌలింగ్ జట్టు మూడు సార్లు ఇలా చేయడంలో విఫలమైతే అప్పుడు అంపైర్లు అయిదు పరుగులు జరిమానాగా విధిస్తారు. అమెరికా ఈ నిబం ధనను అతిక్రమించడంతో పెనాల్టీ ఎదుర్కోవాల్సి వచ్చింది. దీంతో భారత్‌కు ఐదు పరుగులు కలిసివచ్చాయి. లక్ష్య ఛేదన మరింత సులువైంది.

**ఆ క్యాచ్ పట్టుంటే..**

44 పరుగులకే 3 వికెట్లు పడ్డాయి. 11వ ఓవర్లో కానీ భారత్ స్కోరు 50 దాటలేదు. పరుగుల రాక చాలా కష్టంగా ఉంది. అలాంటి స్థితిలో అసహ నంతో సూర్య ఓ షాట్ ఆడాడు. థర్డ్‌మ్యాన్ బౌండరీ దగ్గర నేత్రావల్కర్ క్యాచ్ కోసం ప్రయత్నించాడు. బంతి చేజారింది. అప్పటికి సూర్య 30 బంతుల్లో 22 పరుగులే చేశాడు. ఈ వికెట్ పడి ఉంటే భారత్ మరింత ఇబ్బందుల్లో పడేదే. గెలిచేందుకు అమెరికాకు మంచి అవకాశం లభించేదే. ఆ తర్వాత చెలరేగిపోయిన సూర్యకుమార్ భారత్‌ను గెలిపించాడు.

# న్యూయార్క్ పిచ్‌పై ఆడటం తేలిక కాదు.. ఇప్పుడదే బిగ్ రిలీఫ్: రోహిత్



టీ20 ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ విజయాలు సాధించి గ్రూప్ - %ూ% నుంచి భారత్ సూపర్ -8లోకి అడుగు పెట్టింది. మరొక మ్యాచ్ మిగిలి ఉండగానే అందులో చోటు దక్కించుకుంది. యూఎస్ఏతో జరిగిన మ్యాచ్‌లో 111 పరుగుల టార్గెట్‌ను ఛేదించి 7 వికెట్ల తేడాతో భారత్ గెలిచింది. కఠినమైన పిచ్‌పై సూర్యకుమార్ (50ి), శివమ్ దూబె (31ి) పరిణతి కనబరిచారని టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ వ్యాఖ్యానించాడు. అలాగే యూఎస్ఏకు ప్రాతినిధ్యం వహిస్తున్న భారత మూలాలు కలిగిన క్రికెటర్లపై ప్రశంసలు కురిపించాడు. "ఈ మ్యాచ్ అత్యంత క్లిష్టంగా ఉంటుందని తెలుసు. ఇలాంటి పిచ్‌పై 110ం స్కోరైనా మంచి లక్ష్యమే అవుతుంది. అయితే, సూర్యకుమార్‌తోపాటు శివమ్ దూబె కీలక భాగస్వామ్యం నిర్మించడంతో మ్యాచ్‌పై పట్టు సాధించాం. ఈ విజయంలో క్రెడిట్ అంతా వారిదే. సూపర్ - 8లోకి అడుగు పెట్టడం పెద్ద రిలీఫ్. న్యూయార్క్ పిచ్‌పై క్రికెట్ ఆడటం అంత తేలికేం కాదు. ఏ క్షణంలోనైనా మ్యాచ్ ఫలితం మారిపోతుంది. మూడు మ్యాచుల్లోనూ చివరి వరకూ పోరాడాం. దీని వల్ల మరింత ఆత్మవిశ్వాసంతో రెండో స్టేజ్‌కు వెళ్తాం. సూర్యకుమార్ ఈ మ్యాచ్‌లో తన ఆటకు భిన్నంగా ప్రదర్శన చేశాడు. ఇలాంటి అనుభవం కలిగిన ప్లేయర్ల నుంచి మేం కోరుకొనేదదే. మ్యాచ్ చివరి వరకూ క్రీజ్‌లో ఉండి జట్టును గెలిపించడం అభినందనీయం. తక్కువ స్కోరు నమోదైనప్పటికీ బౌలర్లదే పైచేయి అవుతుంది. కాసేపు ఆచితూచి ఆడాల్సి ఉంటుంది. సూర్య, దూబె అదే చేశారు. యువ బౌలర్ అర్ష్‌దీప్ మరోసారి తన సత్తా చాటాడు. బౌలింగ్‌లో మరిన్ని ఆప్షన్లు ఉండటం మంచిదే. అందుకే ఈసారి దూబెతో బౌలింగ్ చేయించాం. ఇక యుఎస్‌ఏ కుర్రాళ్లు కూడా అత్యుత్తమ ప్రదర్శన చేశారు. గతేడాది ఎంఎల్‌సీ (మేజర్ లీగ్ క్రికెట్)లో వారి ఆటను చూశాం. నిరంతరం మెరుగవుతూ ఉన్నారు" అని రోహిత్ అన్నాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com